


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## మళ్లీ అధికారంపై జగన్ పగటి కలలు

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎద్దేవా
- రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత
- పశ్చిమగోదావరిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

11

## ఎవరెన్ని కుట్రలు చేసినా..

# అమరావతి అన్ స్టాపబుల్



- నాగరికతల గురించి తెలియని వాళ్లు రాజకీయాల్లో ఉండటం దురదృష్టకరం
- కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యారంగంలో సంస్కరణలు
- విద్యావ్యాప్తిలో సిద్ధార్థ అకాడమీ విద్యా సంస్థల కృషి అభినందనీయం
- అకాడమీ స్వర్ణోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు

2

## ఉపాధి కల్పించేలా... ఆస్తులు సృష్టించేలా!



- స్వర్ణాంధ్ర సాధనకు వేదికగా జీ రామ్ జీ పథకం
- వ్యవసాయ పనులకు ఆటంకం కలగని విధంగా అమలు
- బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, మంత్రి దుర్గేష్‌తో భేటీలో సీఎం చంద్రబాబు
- వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ప్రచారానికి కూటమి కార్యాచరణ

- వివరాలు 4లో..

## భువనమ్మకు మరో అత్యున్నత పురస్కారం



- 'అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు - 2025 ప్రదానం
- హెరిటేజ్ సంస్థకు ఇండియన్ డెయిరీ అసోసియేషన్ అవార్డు ప్రకటన
- పాడి రైతుల సాధికారత, డెయిరీ ఎకో సిస్టం అభివృద్ధిపై భువనేశ్వరి కృషికి గుర్తింపు
- రైతుల సహకారం, హెరిటేజ్ బృందం కృషితోనే అవార్డు: హెరిటేజ్ వీసీ, ఎండీ భువనేశ్వరి

6

*భువనేశ్వరి.. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది! మీకు, మీ బృందానికి అర్హతకు తగిన గుర్తింపు లభించినందుకు అభినందనలు. ఈ గౌరవం వెనుక ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతుల కృషి ఉంది. వారు దీనిని సాధ్యం చేసారు. పాడి రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత కోసం మీరు చేస్తున్న కృషి, మీ అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకం.*

- సీఎం చంద్రబాబు నాయుడు

## వైసీపీ ఫేక్ ప్రచారాలను..

# గట్టిగా తిప్పికొట్టండి



- తప్పుడు ఆరోపణలకు ఘాటుగా కౌంటర్లు
- పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కేంద్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో సమావేశం
- తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న వైసీపీ కుట్రలను ప్రస్తావించిన నేతలు
- కఠినచర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టీకరణ
- పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొనాలని ఆదేశం

3

## ఎల్‌జీ పనుల్లో అద్భుత పురోగతి

- ప్రపంచస్థాయి తయారీ కేంద్రంగా శ్రీసిటీ యూనిట్

- మంత్రి నారా లోకేష్



*అమరావతి (చైతన్యరథం): శ్రీసిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్రపంచస్థాయి తయారీ కేంద్రంగా మారనుందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. గత ఏడాది మే లో భూమి అప్పగింత నుండి నేటి వరకు అద్భుతమైన పురోగతి కనిపిస్తోందన్నారు. శ్రీసిటీలో రూ.5,000 కోట్లతో 247 ఎకరాల విస్తీర్ణంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రం అత్యంత వేగంగా రూపుదిద్దుకుంటోంది. ఇది భారతదేశంలో ఎల్జీ 3వ ప్లాంట్. రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, కీలక భాగాలను ఉత్పత్తితో మాన్యుఫ్యాక్చరింగ్ ఎకో సిస్టం బలపడుతుంది. వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి ఉత్పత్తిని ప్రారంభించాలనేది లక్ష్యం. 2029 నాటికి దశలవారీగా ఈ ప్లాంట్ విస్తరణ జరుగుతుంది. పారిశ్రామిక వృద్ధిలో ఎల్‌జీ ప్రాజెక్టు మరో మైలురాయిగా మంత్రి లోకేష్ అభివర్ణించారు.*

## పారదర్శకంగా అమరావతి టెండర్లు

- బురద జల్లేందుకు అనవసర ఆరోపణలు
- వైసీపీ నేత సజ్జలకు మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్
- మాకు అమరావతి ఒకటే రాజధాని
- వైసీపీ దృష్టిలో రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పాలి



7

## నెలలో ఒక రోజు గ్రామాల్లో, గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి

- పేద ప్రజలకు చికిత్స అందించి... సమాజానికి అండగా నిలవండి
- వైద్యులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి



8

## సజ్జలా..ఎవరి ఆదేశాలతో మాట్లాడుతున్నారు?

-పార్టీలో హోదా కూడా లేని వార్డు మెంబర్ స్థాయి నీది
-గతంలో అమరావతిపై ఇష్టానుసారం వ్యాఖ్యలు
-సీమ ఎత్తిపోతల ఆగిందంటే వైసీపీనే కారణం
- ఎమ్మెల్సీ బీటీ నాయుడు ధ్వజం



9

## రాజధానిపై అదే విషం..

- వైసీపీ నేతల తీరుపై సీఎం ఆగ్రహం
- నీటి విషయంలో గొడవ పడితే నష్టపోయేది తెలుగు ప్రజలే
- వృథా జలాల సద్వినియోగంతో సుభిక్షంగా రెండు తెలుగు రాష్ట్రాలు
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు

2

చైతన్యరథం

# ఎవరెన్ని కుట్రలు చేసినా..

# అమరావతి అన్‌స్టాపబుల్

- నాగరికతల గురించి తెలియని వాళ్లు రాజకీయాల్లో ఉండటం దురదృష్టకరం
- కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యారంగంలో సంస్కరణలు
- విద్యావ్యాప్తిలో సిద్ధార్థ అకాడమీ విద్యా సంస్థల కృషి అభినందనీయం
- అకాడమీ స్వర్ణోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు




విజయవాడ (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాత వర్సిటీలను అమరావతికి తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరావతిని ఎవరూ కదపలేరని, నీరు ఉన్న చోటే నాగరికత అభివృద్ధి చెందిందని, అది తెలియని వారు రాజకీయాల్లో ఉండటం బాధాకరమని అన్నారు. విజయవాడలో శనివారం సిద్ధార్థ అకాడమీ విద్యా సంస్థల స్వర్ణోత్సవాల్లో ముఖ్యఅతిథిగా చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకుని గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న సిద్ధార్థ అకాడమీ విద్యా సంస్థలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలపుతున్నానన్నారు. సిద్ధార్థ అకాడమీ సిల్వర్, గోల్డెన్ జూబ్లీ వేడుకలు రెండిటికీ హాజరవడం సంతోషంగా ఉంది. క్రమశిక్షణ, విలువలకు ప్రాధాన్యత ఇచ్చి లక్షలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. విజయవాడను విద్యలవాడ చేయడంతో సిద్ధార్థ అకాడమీ ముఖ్య భూమిక పోషించింది. విజయవాడ పేరు చెప్పగానే చదువుల సరస్వతి కొలువైన ప్రాంతం అనిపిస్తుంది. దేశంలో ఎక్కడెక్కడ నుంచో చదువుకోవడానికి విజయవాడ వస్తుంటారు. ఐఐటీ, జేఈఈ, నీట్, లాసెట్ సహా ఏ జాతీయ స్థాయి పరీక్షల్లో ర్యాంక్ రావాలన్నా విజయవాడలో చదవాల్సిందేనని సీఎం చంద్రబాబు అన్నారు.

### అగ్రిటెక్ కళాశాల ఏర్పాటుకు సహకరిస్తాం

ఒక విద్యా సంస్థ 50 ఏళ్ల ప్రస్థానం అంటే చిన్న విషయం కాదు. సిద్ధార్థ అకాడమీ సంస్థలు అగ్రిటెక్ కళాశాలను ఏర్పాటుచేస్తే ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. పేద, మధ్య తరగతి వాళ్లకు విద్యను అందించాలనే సంకల్పంతో 1975లో నాటి విజయవాడ ప్రముఖులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, వైవీ రావు, సుబ్బారావు చేతుల మీదుగా ఈ విద్యాసంస్థలకు బీజం పడింది. సుమారు 28 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా, 4 వేల మంది టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బంది ఈ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రస్థానంలో ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, లా, బీఎడ్, ఫార్మసీ, డెంటల్, హెూటల్ మేనేజ్‌మెంట్ లో వేల మంది విద్యార్థులు ఇక్కడ నుంచి వెళ్లారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సూచన మేరకు సిద్ధార్థ వైద్య కళాశాలను ప్రభుత్వానికి అప్పగించారు. ఆ తర్వాత దేశంలోనే తొలి మెడికల్ యూనివర్సిటీని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

### ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి

కొందరి అసూయకు హద్దు లేకుండా పోతోంది. గత పాలనలో అమరావతిని ఆపేయాలని కుట్రలు చేస్తే ఏమయ్యారో చూశాం. అయినా బుద్ధి రాలేదు. అమరావతి.. నదీ గర్భంలో నిర్మిస్తున్నారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీ, చెన్నై, విశాఖ, నెల్లూరు, రాజమండ్రి ఎక్కడున్నాయో వారికి తెలియదా? ఎక్కడ నీరు ఉంటే అక్కడ నాగరికత అభివృద్ధి చెందుతుంది. నాగరికతల గురించి తెలియని వ్యక్తులు రాజకీయాల్లో ఉండటం దురదృష్టకరం. అమరావతి ప్రజా రాజధాని. దీనిని ఎవరూ ఆపలేరు. పవిత్ర జలాలు, మట్టితో పునీతం చేశాం. భవిష్యత్‌లో విజయవాడ, గుంటూరు, మంగళగిరి కలిసి ఉత్తమ నివాస ప్రాంతంగా తయారవుతుంది. ఆరు నెలల్లో అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్ వస్తుంది. రాబోయే రెండేళ్లలో క్వాంటమ్ కంప్యూటర్లు తయారుచేసి ప్రపంచానికి సరఫరా చేయబోతున్నాం. క్వాంటం అల్గారిథమ్స్ నేర్పేందుకు విద్యార్థులకు, నిపుణులకు శిక్షణ అందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

### విద్యారంగంలో సంస్కరణలు

విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. నేను ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి కిలోమీటర్‌కు ఒక ఎలిమెంటరీ స్కూల్, మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూలు, ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, ప్రతి మండలంలో జూనియర్ కాలేజీ, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఇంజనీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఏడాదికి రెండుసార్లు మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విభజన చట్టం ద్వారా వచ్చిన ప్రతిష్టాత్మక కేంద్ర విద్యా సంస్థలను రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. ఐఐటీ తిరుపతి, ఐఐఎం-విశాఖపట్నం, ఐఐఎస్ఈఆర్ -తిరుపతి, సెంట్రల్ యూనివర్సిటీ -అనంతపురం, ఐఐఐటీడీఎం-కర్నూలు, ఎన్ఐటీ-తాడేపల్లిగూడెం, ఎయిమ్స్ -మంగళగిరి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ-విశాఖపట్నం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్-కాకినాడ, గిరిజనుల విశ్వవిద్యాలయం-విజయనగరం జిల్లా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్- అమరావతిలో ఏర్పాటు చేశాం. ప్రపంచ ప్రసిద్ధ యూనివర్సిటీలను అమరావతి తీసుకొస్తామని సీఎం తెలిపారు.

### అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి

విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టిసిఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. రాయల సీమలో స్పేస్ సిటీ, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లు డ్రోన్ హబ్ గా మారబోతోంది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల చెంతకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. ప్రభుత్వ సమాచారం మొత్తంలో ఆన్ లైన్‌లో అందుబాటులో పెడుతున్నాం. ఆరోగ్య రంగాన్ని ఏఐతో అనుసంధానించి చేసి అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు ఇంటి వద్దనే అందించే ఆలోచన చేస్తున్నాం. ఇప్పటికే టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని కేంద్రాలనే మంచి ప్రాజెక్టును తీసుకొచ్చాం. తిరుమలలో ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదాన కార్యక్రమం నేటికీ విజయవంతంగా కొనసాగుతోంది. స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించాను. టీటీడీలో శ్రీవారి సేవకులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తే నేడు సేవ చేసేందుకు లక్షలాదిమంది స్వచ్ఛందంగా వస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి దేవాలయాలను నిర్మిస్తాం. ప్రపంచంలో హిందువులు ఉన్న చోట్ల కూడా ఏర్పాటు చేస్తాం. ప్రధాని మోదీ సమర్థ పాలనలో 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది. అదే సమయానికి ఏపీ దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.

# రాజధానిపై అదే విషం..

**- వైసీపీ నేతల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

**- నీటి విషయంలో గొడవ పడితే నష్టపోయేది తెలుగు ప్రజలే**

**- వృథా జలాల సద్వినియోగంతో సుభిక్షంగా రెండు తెలుగు రాష్ట్రాలు**

**- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు**




అమరావతి (చైతన్యరథం): నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. వృథా జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో సీఎం చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనేందుకు పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు.

పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌లో వైసీపీ నేతలు స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు.

సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగం చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.

చైతన్యరథం

## వైసీపీ ఫేక్ ప్రచారాలను..

# గట్టిగా తిప్పికొట్టండి

- తప్పుడు ఆరోపణలకు ఘాటుగా కౌంటర్లు
- పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కేంద్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో సమావేశం
- తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న వైసీపీ కుట్రలను ప్రస్తావించిన నేతలు
- కఠినచర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టీకరణ
- పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొనాలని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): వైసీపీ చేసే తప్పుడు ఆరోపణలకు.. ఫేక్ ప్రచారాలకు గట్టిగా జవాబు ఇవ్వాలని పార్టీ నాయకులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో శనివారం సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన పరిణామాలు, పార్టీ నేతలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. తిరుమల కొండపై వైసీపీ కుట్రలు, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, భోగాపురం ఎయిర్ పోర్టు, రాయలసీమ లిఫ్ట్, తెలంగాణ సీఎం రేవంత్ తాజా కామెంట్లపై నేతలు ప్రస్తావించారు. తిరుమల కొండపై వైసీపీ నేతలతో మద్యం బాటిళ్లను పెట్టించి కుట్ర పన్నడమే కాకుండా...తిరిగి ప్రభుత్వంపై ఆ పార్టీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి ఎదురు దాడి చేస్తున్న విషయాన్ని ప్రస్తావించిన నేతలు. కుట్రపూరితంగా మద్యం బాటిళ్లు పెట్టి తిరుమల పవిత్రతను... భక్తుల మనోభాలను దెబ్బతీస్తున్నారని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి అంశంలో వైసీపీ నేతల కుట్రలు బట్టబయలు అవుతున్న సందర్భంలో మద్యం బాటిళ్లతో కొత్త కుట్రలు పన్నుతూ వైసీపీ పేట్రేగిపోతోందని సమావేశంలో నేతలు విశ్లేషించారు. సీసీ కెమెరాలు, టెక్నాలజీ సాయంతో వైసీపీ కుట్రలు బయటపడుతున్నా వైసీపీ మూకలు బరితెగించి వ్యవహరిస్తున్నాయని సీఎం దృష్టికి కొందరు నేతలు తీసుకువచ్చారు.

### తిరుమల పవిత్రతను దెబ్బతీస్తే సహించం

దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ తిరుమల పవిత్రతను దెబ్బ తీసేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని... కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ చేస్తోంది రాజకీయ దాడి కాదని... హిందూ మతంపై దాడి అంటూ కొందరు నేతలు అన్నారు. అధికారంలో ఉన్నప్పటి నుంచి జగన్ తీరు చూస్తుంటే.. హిందూ మతాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నారని ఓ సీనియర్ నేత అభిప్రాయపడ్డారు. దేవాలయాలపై మహమ్మద్ గజిని వరుస దాడులు చేసినట్టు జగన్ కూడా హిందూ మతంపై దాడులు చేస్తున్నారంటూ అభివర్ణించారు. అధికారంలో ఉండగా... దేవాలయాలపై దాడులను ప్రేరేపించిందే కాకుండా... నాడు వైసీపీ నేతలు వాటి గురించి చాలా తేలికభావంతో మాట్లాడిన అంశం సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. అంతర్వేది రథం తగులబడిన ఘటన, విజయవాడ దుర్గమ్మ ఆలయంలో మూడు సింహాలు చోరీ విషయంలో నాడు కొడాలి నాని వ్యాఖ్యలను నేతలు గుర్తు చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బ తీసేలా పరకామణి చోరీని కూడా చిన్నపాటి దొంగతనంగా జగన్ మోహన్ రెడ్డి అభివర్ణించారని కొందరు నేతలు ప్రస్తావించారు. లంచం తీసుకుని టీటీడీ ఉద్యోగి విజయ్ భాస్కర్ రెడ్డి కల్తీ నెయ్యి సరఫరాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఆధారాలు లభించటంపై సమావేశంలో చర్చ జరిగింది. హిందూ సంప్రదాయాలను పాటించని జగన్ మోహన్ రెడ్డికి వాటిని గౌరవించడం కూడా ఇష్టం లేదని మరో సీనియర్ నేత వ్యాఖ్యానించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ కీలక స్థానాల్లో ఉన్న నేతలు ఏ మతం ఆచరించినా... ఇతర మతాలను గౌరవించాలి... మనోభావాలకు విలువ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇతర మతాలపై దాడి చేయడం...భక్తుల మనోభావాలను కించపరిచేలా జగన్ వ్యవహరించడమే కాకుండా... స్వయంగా తానే ప్రోత్సహిస్తున్నారని మరో సీనియర్ నేత అభిప్రాయపడ్డారు. డిక్లరేషన్ మీద సంతకం పెట్టాల్సి వస్తుందని... జగన్ మోహన్ రెడ్డి ఏకంగా తిరుమల దర్శనానికే రాలేదని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

### ప్రభుత్వ కృషిని ప్రజలకు వివరించండి

పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని సీఎం సూచించారు. నెలలో వారం రోజుల పాటు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాలని ఆదేశించారు. చర్చించుకుని నీటి సమస్యలను పరిష్కరించుకుందామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. గొడవలు వద్దు... నీళ్లు కావాలని తాను చాలా కాలం నుంచి చెబుతూనే ఉన్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు, భోగాపురం ఎయిర్ పోర్టు వంటి అంశాలపై వైసీపీ తప్పుడు ప్రచారానికి మంత్రులు, ఎమ్మెల్యేలు గట్టిగా జవాబు ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.







### సిద్ధార్థ స్వర్ణోత్సవాల్లో సీఎం చంద్రబాబు

సిద్ధార్థ అకాడమీ విద్యా సంస్థల స్వర్ణోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సీఎంకు సిద్ధార్థ అకాడమీ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అకాడమీ స్వర్ణోత్సవాల సాంస్కృతిక కార్యక్రమాలను ముఖ్యమంత్రి తిలకించారు.

# ఉపాధి కల్పించేలా.. ఆస్తులు సృష్టించేలా!

- స్వర్ణాంధ్ర సాధనకు వేదికగా జీ రామ్ జీ పథకం
- వ్యవసాయ పనులకు ఆటంకం కలగని విధంగా అమలు
- బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, మంత్రి దుర్గేష్‌తో భేటీలో సీఎం చంద్రబాబు
- వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ప్రచారానికి కూటమి కార్యాచరణ



అమరావతి (చైతన్యరథం): పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు... గ్రామాల్లో ఆస్తులను సృష్టించేలా వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్(గ్రామీణ్)- వీబీ జీ రామ్ జీ పథకంపై ప్రజలకు, లబ్ధిదారులకు వివరించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఈ మేరకు శనివారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, జనసేన తరపున మంత్రి కందుల దుర్గేష్ భేటీ అయ్యారు. ఈ భేటీలో జీ రామ్ జీ పథకం అమలు పైనా... ఈ పథకం ద్వారా రాష్ట్రానికి... పేదలకు ఎలాంటి మేలు జరుగుందన్న అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని తెచ్చిందన్నారు. కొత్త మార్గదర్శకాల ద్వారా గతానికంటే 25 రోజులు ఎక్కువగా పేదలకు ఉపాధి కల్పించే అవకాశం లభించింది. దీంతో పాటు.. రైతులకు, వ్యవసాయ పనులకు ఇబ్బంది లేకుండా చూసేలా నిబంధనలు విధించింది. దీని వల్ల అటు కూలీలకు.. ఇటు రైతులకు మేలు జరిగేలా చూసింది. ఇప్పటి వరకు నరేగా పనుల్లో టీడీపీ హయాంలో మాత్రమే ఆస్తుల కల్పన జరిగింది. నరేగా పనుల్లో భాగంగా సుమారు 25 వేల కిలో మీటర్ల మేర రోడ్లు వేశాం. కానీ గత ప్రభుత్వం దీన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. గ్రామాల్లో ఆస్తుల కల్పనను నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు జీ-రామ్-జీ పథకాన్ని పక్కాగా అమలు చేయడం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల వసతులు కల్పించవచ్చు. నరేగా పథకంతో పోలిస్తే... జీ-రామ్-జీ స్కీంలో అదనంగా ఇంకొన్ని పనులు చేసుకునే వెసులుబాటు ఉంది. సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాట్లను ఈ స్కీం పరిధిలోకి తెచ్చారు. ఇలాంటి వాటి వల్ల గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరుతాయని సీఎం చంద్రబాబు చెప్పారు.

**స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలకు అనుగుణంగా.**

రాష్ట్రాన్ని 10 సూత్రాల ఆధారంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆ దిశగా పని చేస్తోంది. ఇప్పుడు నిర్దేశించుకున్న 10 సూత్రాల అమలుకు జీ-రామ్-జీ పథకం ఉపయోగపడుతుంది. ఆయా సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీంలోని అంశాలు ఏ మేరకు ఉపకరిస్తాయో విశ్లేషించుకుని ప్రణాళికలు రూపొందించాలి. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలిగితే.. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయగలుగుతాం. ఈ స్కీంలో భాగంగా గ్రామాల్లో గోకులాలు నిర్మించుకోవచ్చు... ప్లాంటేషన్ చేసుకోవచ్చు... పశు గ్రాసం పండించుకుని ఉపాధి కల్పించవచ్చు. అలాగే ప్రతి ఇంటికి తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార వంటి పథకాలను ఈ స్కీంకు అనుసంధానం చేయవచ్చు. పాఠశాలలు, ఆస్పత్రులు, కమ్యూనిటీ సెంటర్లు ఇలాంటి వాటిని నిర్మించుకోవడం లేదా రిపేర్లు చేసుకోవడం వంటి వాటి ద్వారా ఆస్తులను మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఇలా ప్రణాళికబద్ధంగా వెళ్లడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులను ఈ స్కీం ద్వారా సమకూర్చుకునే అవకాశం ఉంటుంది.. అదే సమయంలో గ్రామ వికాసం సాధ్యమవుతుంది. గ్రామ సభల్లో ఏయే పనులు చేపట్టాలనే అంశంపై ఆమోదం తీసుకోవడం... అలాగే ఏయే రోజుల్లో పనులు చేపట్టాలనే విషయం మీద కూడా గ్రామ సభల్లో చర్చించి... గ్రామస్థుల సూచనలను పరిగణనలోకి తీసుకుని నోటిఫై చేయాలి. అలాగే జీ రామ్ జీ స్కీం కింద ఎలాంటి పనులు చేపడుతున్నామనే విషయాన్ని ఆన్ లైన్లో పొందుపరచాలి. ప్రణాళికాబద్ధంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర -- 2047 లక్ష్యాలు నెరవేరుతాయి. దీనిపై ఓ పక్క మూడు పార్టీలు ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు అసెంబ్లీలో కూడా చర్చ చేపడతాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కూడా మూడు పార్టీలకు చెందిన నేతలు సమావేశమై.. ఆయన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఆస్కారం: మంత్రి దుర్గేష్**


మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ...సీఎం చంద్రబాబు 2014-19 మధ్య కాలంలో సీఎంగా ఉన్నప్పుడు ఉపాధి హామీ కింద గ్రామాల్లో ఎన్నో ఆస్తులను సృష్టించగలిగారన్నారు. ఇప్పుడు జీ రామ్ జీ పథకం ద్వారా నీటి భద్రత, గ్రామాల్లో మౌలిక వసతులు, జీవనోపాధికి ఆసరాగా నిలవడం, అలాగే వివిధ నిర్మాణాలు చేపట్టవచ్చు. ముఖ్యంగా గ్రామాల్లో, అటవీప్రాంతాల్లో చెక్ డ్యాంల నిర్మాణం ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల వృద్ధి వంటి అంశాలపై ఫోకస్ పెట్టవచ్చు. ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా... ఈ పథకం అమలు చేసేలా కేంద్రం రూపొందించిన నిబంధనలు బాగున్నాయి. ఇందులో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు... స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేసేలా ఈ స్కీంను కేంద్రం రూపొందించింది. దీనిపై త్వరలో డిప్యూటీ సీఎంతో భేటీ అవుతామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

**అవినీతికి తావులేని విధానం: మాధవ్**

బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ మాట్లాడుతూ...గ్రామీణ స్థాయిలో ఉపాధి కల్పించే నిమిత్తం కొత్తగా తెచ్చిన జీ రామ్ జీ పథకంలో అవినీతికి తావు లేకుండా పటిష్టమైన వ్యవస్థను తీర్చిదిద్దారన్నారు. పూర్తి స్థాయిలో సాంకేతికతను వినియోగిస్తూ.. పథకాన్ని కేంద్రం రూపొందించింది. జియో రిఫరెన్స్ తో పాటు బయో మెట్రిక్ జియో స్పేషియల్ టెక్నాలజీ ద్వారా పథకాన్ని పర్యవేక్షించే అవకాశం ఉంది. గతంలో మాదిరిగా ఉపాధి శ్రామికులకు దినసరి వేతనాల చెల్లింపుల్లో కూడా జాప్యం జరగదు. ఈ పథకం ద్వారా ఉపాధితో పాటు.. ఆస్తుల కల్పనకు పెద్ద ఎత్తున ప్రాధాన్యతిచ్చే దిశగా కేంద్రం పని చేస్తోంది. పీఎం గతిశక్తితో అనుసంధానం ద్వారా అందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా కేంద్రం జాగ్రత్తలు తీసుకుని ఈ పథకాన్ని రూపొందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఈ పథకం ఏపీలో సమర్థవంతంగా అమలు అవుతుంది. అవకాశాలను అందిపుచ్చుకునే నాయకత్వం ఇప్పుడు ఏపీలో అధికారంలో ఉంది. కాబట్టి...ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని మాధవ్ చెప్పారు. ఈ సమావేశంలో కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంలోని అంశాలను సీఎం చంద్రబాబుకు పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. అలాగే నరేగా పథకంలో కవర్ కాని కొన్ని అంశాలను జీ రామ్ జీ పథకంలో కవర్ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.




*ప్రకృతి వైద్య సలహాదారుగా ఇటీవల నియామకమైన మంతెన సత్యనారాయణ రాజు శనివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. సలహాదారుగా తనకు అవకాశం కల్పించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంతెనకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు.*






# అర్జీలు స్వీకరించిన సీఎం చంద్రబాబు


ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. ప్రజలు నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అందరి వద్దకు తానే స్వయంగా వెళ్లి ప్రజల నుంచి సీఎం అర్జీలు అందుకున్నారు.













# భువనమ్మకు మరో అత్యున్నత పురస్కారం

- ‘అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు - 2025 ప్రదానం
- హెరిటేజ్ సంస్థకు ఇండియన్ డెయిరీ అసోసియేషన్ అవార్డు ప్రకటన
- పాడి రైతుల సాధికారత, డెయిరీ ఎకో సిస్టం అభివృద్ధిపై భువనేశ్వరి కృషికి గుర్తింపు
- రైతుల సహకారం,హెరిటేజ్ బృందం కృషితోనే అవార్డు: హెరిటేజ్ వీసీ, ఎండీ భువనేశ్వరి





కోజికోడ్/కేరళ (చైతన్యరథం): డెయిరీ రంగంలో విశేష కృషి చేసినందుకు, పాడి రైతుల సాధికారత కోసం పని చేసినందుకు హెరిటేజ్ ఫుడ్స్ వైస్ ఛైర్ పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరికి మరో ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. నారా భువనేశ్వరికి అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు–2025ను ఇండియన్ డెయిరీ అసోసియేషన్ ప్రదానం చేసింది. సమాజంలోని పలు వర్గాలకు వివిధ సేవలు అందిస్తున్నందుకు యూకేలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ గత ఏడాది డిస్టింగ్విష్డ్ ఫెలో షిప్–2025 అవార్డుతో భువనేశ్వరిని సత్కరించింది. అలాగే ఆమె నేతృత్వంలో నడిచే హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు గోల్డెన్ పీకాక్ అవార్డు దక్కింది. ఇప్పుడు దేశంలోనే పేరు గాంచిన ఇండియన్ డెయిరీ అసోసియేషన్‌కు చెందిన సౌత్ జోన్ విభాగం.. అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు–2025 అవార్డును ప్రకటించింది. డెయిరీ పరిశ్రమ అభివృద్ధిలో ఆమె నాయకత్వం, రైతుల సాధికారతకు చేసిన విశేష కృషి, డెయిరీ ఎకోసిస్టం కల్పించడాన్ని గుర్తిస్తూ ఈ అవార్డు అందజేశారు. కేరళలోని కోజికోడ్‌లో కాలికట్ ట్రేడ్ సెంటర్, డాక్టర్ వర్గీస్ కురియన్ నగర్‌లో నిర్వహించిన సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్ – 2026 ప్రారంభ సమావేశంలో ఈ అవార్డు ప్రదానం చేశారు. నారా భువనేశ్వరి తరపున హెరిటెజ్ ఫుడ్స్ సంస్థ సీఈఓ కేశవన్ ఈ అవార్డును స్వీకరించారు. కేరళ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి జే చించు రాణి అవార్డును అందజేశారు. నారా భువనేశ్వరి నాయకత్వంలో హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ స్థిరమైన డెయిరీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి, రైతు వ్యవస్థలను బలోపేతం చేస్తూ, నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తూ పరిశ్రమలో విశిష్ట స్థానాన్ని సంపాదించిందని జ్యూరీ ప్రశంసించింది.

**మా సంకల్పానికి మరింత ప్రొత్సాహం: నారా భువనేశ్వరి**

సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్‌లో ‘అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు--2025’ అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఇది హెరిటేజ్ ఫుడ్స్ బృందం చేసిన నిరంతర కృషికి, రైతులు, ఇతర భాగస్వాములతో ఉన్న బలమైన సంబంధాలకు లభించిన గుర్తింపు అన్నారు. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, స్థిరమైన విధానాలను అమలు చేస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయాలనే మా సంకల్పానికి ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. ఈ గౌరవం హెరిటేజ్ ఫుడ్స్ బ్రాండ్ ప్రతిష్ఠను మరింత పెంచడమే కాకుండా, ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంపొందిస్తూ, డెయిరీ, ఎఫ్ఎంసీజీ రంగాల్లో హెరిటేజ్ ఫుడ్స్ అగ్రగామిగా కొనసాగుతున్నదనేందుకు నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. సుస్థిర పద్ధతులు, డెయిరీ ఎకోసిస్టమ్ బలోపేతానికి కట్టుబడి ఉండే నిబద్ధతను ఈ అవార్డు మరింత పెంచుతుందని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ ఛైర్ పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి తెలిపారు. కేరళలోని కోజికోడ్ లో ఇండియన్ డెయిరీ అసోసియేషన్ నిర్వహించిన సమావేశానికి కేరళ, తమిళనాడు డైరీ అభివృద్ధి శాఖ మంత్రులు సహా ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, తదితరులు హాజరయ్యారు.



# ఆడపిల్లలకు చదువే నిజమైన ఆస్తి

- తల్లిదండ్రుల కష్టాన్ని మరువద్దు
- సోషల్‌మీడియా ట్రాప్‌లో పడొద్దు
- హెూంమంత్రి వంగలపూడి అనిత
- కేఎల్ యూనివర్సిటీలో
- ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలు



విజయవాడ(చైతన్యరథం): ఆడపిల్లకు చదువే అసలైన ఆస్థి అని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శనివారం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో విజయవాడ, హైద రాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికై జాతీయ స్థాయిలో నిర్వహించిన మొదటి విడత ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలను ఆమె విడుదల చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కేఎల్ యూనివర్శిటీలో అడుగు పెట్టగానే రాబోయే తరాన్ని తయారు చేసే కర్మాగారంలో అడుగు పెట్టిన ట్లుగా భావన కలిగిందన్నారు. ఇంతమంది అమ్మాయిలను ఒక దగ్గర చూడటం ఆనందంగా ఉందన్నారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా పెంపొందిస్తున్న కేఎల్ యూనివర్శిటీ యాజ మాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రి తనకు చదువే అసలైన ఆస్థి అని చెప్పారని తన బాల్యంలోని సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. తాను డీఎస్సీ పాసై ప్రభుత్వ ఉపాధ్యాయురాలి గా పనిచేసినట్లు తెలిపారు. చంద్రబాబు ప్రోత్సాహంతో రాజకీ యాలలోకి ప్రవేశించి హెూంమంత్రి అయ్యానని చెప్పారు. మోటివేషన్ అనేది ఆడపిల్లకి ఎంతముఖ్యమో..మగ పిల్లలకు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని పిల్ల లు ఎప్పటికీ మరచిపోకూడదని సూచించారు. టెక్నాలజీలో కూడా కేఎల్ యూనివర్సిటీలో చదువుతున్న బాలికా విద్యార్థిను లు ముందుండి శాటిలైట్ ప్రయోగాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. బాలికలు అపరిచితుల మాయలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఇటీవల తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను ఆమె ఉదహరించారు. ఇన్‌స్టాగ్రామ్ , ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా పరిచయాలను నమ్ముకుని కన్న వారికి కడుపుకోత మిగల్చవద్దని తెలియజేశారు. తాను బాధ్యతలు తీసుకున్న ఏడాదిన్నర కాలంలో 4 శాతం నేరాల శాతం రాష్ట్రంలో తగ్గిందన్నారు. సోషల్ మీడియా వచ్చాక బాలికలను ట్రాప్ చేసే ఆకతాయిలు ఎక్కువయ్యారని అన్నారు. అలాంటి వారిపై బాలికలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిం చారు. 18 ఏళ్ల లోపు బాలికలను వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపైన పోక్సో కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రౌడీ షీట్లు నమోదు చేయస్తామని హెచ్చరించారు. మీ చుట్టు పక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటే ఈగల్ టీమ్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.. వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. ఒక దశలో తాను కూడా సోషల్ మీడియాలో వేధింపులకు గురయ్యానట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ప్రోత్సాహంతో తాను రాజకీయాలలో విజయం సాదించానట్లు పేర్కొన్నారు.

## విలువలతో కూడిన విద్య అందించాలి

**- స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**- మెంటాడలో పాఠశాల, రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

విజయనగరం(చైతన్యరథం): అనుబంధాలు, ఆప్యాయత, క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కోరారు. విజయనగరం జిల్లా మెంటాడలో రూ.1.60 కోట్లతో నూతన పాఠశాల, రూ.కోటి రూపాయలతో రోడ్ల నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా మౌలిక సదుపాయాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నా రు. మంత్రి లోకేష్ విద్యాశాఖలో పెనుమార్పులు తెచ్చి వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబా బు నాయకత్వంలో విద్యారంగంతో పాటు అన్ని రంగాల్లో అత్యు న్నత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. తల్లికి వందనం, యూని ఫాం, బ్యాగ్, పుస్తకాలు, షూస్, నాణ్యమైన భోజనం వంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని పిల్లలు ఉన్నత లక్ష్యా లను సాధించాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో రహదారులు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు.



# గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ నూతన బ్రిడ్జిని సందర్శించిన పవన్ కళ్యాణ్



- వంతెన నిర్మాణం పనుల నాణ్యత పరిశీలన
- ఉప ముఖ్యమంత్రికి థ్యాంక్స్ చెబుతూ ప్లకార్డులు ప్రదర్శించిన కాలనీ వాసులు

గొల్లప్రోలు (చైతన్యరథం): పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సదర్శించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించారు. బ్రిడ్జి మొత్తం తిరిగి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్ల భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు పవన్ కళ్యాణ్‌కి చెప్పారు. వరదలు వచ్చిన ప్రతిసారి జనజీవనం స్తంభించిపోతుందని వాపోయారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు. శుక్రవారం సంక్రాంతి మహోత్సవ వేదికపై లాంఛనంగా బ్రిడ్జిని ప్రారంభించి శనివారం పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ముంపు కష్టాలు తొలగించిన ఉప ముఖ్యమంత్రికి కాలనీ వాసులు, స్కూలు పిల్లలు థ్యాంక్యూ డిప్యూటీ సీఎం సర్ అంటూ ప్లకార్డులతో స్వాగతం పలికారు.

# పారదర్శకంగా అమరావతి టెండర్లు

- బురద జల్లేందుకు అనవసర ఆరోపణలు
- వైసీపీ నేత సజ్జలకు మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్
- మాకు అమరావతి ఒకటే రాజధాని
- వైసీపీ దృష్టిలో రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పాలి
- అధికారం ఉన్నప్పుడు రైతులకు వేధింపులు, ఇప్పుడు మొసలి కన్నీరు
- గత ప్రభుత్వ నిర్వాకంతోనే అమరావతి పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని ఎక్కడో వైసీపీ నేతలు స్పష్టంగా చెప్పాలని మంత్రి నారాయణ సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ఒకటే రాజధాని అనే విషయంలో కూటమి ప్రభుత్వానికి స్పష్టత ఉందన్నారు. మరి వైసీపీ రాజధాని ఏదో చెప్పాలని డిమాండ్ చేశారు. అమరా వతిపై పూటకో విధంగా వైసీపీ విషప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి గురించి చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ ఘాటుగా స్పందించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి నారాయణ శనివారం మీడియాతో మాట్లాడారు.

రాష్ట్ర విభజన తర్వాత అమరావతి రాజధానిగా వైసీపీ అంగీకరించింది. రాజధానికి 30 వేల ఎకరాలు కావాలని స్వయంగా జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలోనే చెప్పారు. 2017 చివరిలో అమరావతి నిర్మాణ పనులు ప్రారంభించాం. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడుముక్కలాట ఆడింది...కానీ ఎక్కడా రాజధాని ఏర్పాటు చేయలేదు. మొత్తం సర్వనాశనం చేసారు. రాజధానికి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారు. మహిళలని కూడా చూడకుండా వారిని జైలుకు పంపించారు. తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులంతా ఎంతో ఆనందంగా ఉన్నారు. అమరావతి వచ్చి చూస్తే ప్రస్తుతం పనులు ఎంత వేగంగా జరుగుతున్నాయో తెలుస్తుంది. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పక్క రాష్ట్రాల్లో కూడా అమరావతి నిర్మాణ పనులు గురించి చర్చించుకుంటున్నారని మంత్రి నారాయణ అన్నారు.

**జగన్ ప్రభుత్వ వైఖరి వల్లే..**

గత ప్రభుత్వ నిర్వాకంతోనే అమరావతి నిర్మాణ పనులు ఏడాదిపాటు ఆలస్యం అయ్యాయి. కాంట్రాక్ట్ సంస్థలకు చెల్లించాల్సిన బిల్లులు కూడా చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి నిర్మాణ పనులు ప్రారంభించడానికి న్యాయపరమైన సమస్యలు రాకుండా అధికారులు, ఇంజినీర్లతో కమిటీలు వేసి అన్ని సమస్యలు పరిష్కరించుకున్న అనంతరమే పనులు ప్రారంభించాం. ఆ తర్వాత వర్షాలు రావడంతో మరికొంత ఆలస్యం అయింది. రోడ్లు, అధికారుల భవనాలు అన్నీ వేగంగా జరుగుతున్నాయి. రైతులకు చిన్నచిన్న సమస్యలున్నాయి. కేంద్రమంత్రి పెమ్మసాని,ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి రైతుల సమస్యలు పరిష్కరించేలా ముందుకెళ్తున్నాం. ఇటీవల రైతులు కొన్ని కొత్త సమస్యలు తీసుకొచ్చారు. వాటిని కూడా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.

**బురదజల్లే యత్నం**

రివర్ బేసిన్‌కు, రివర్ బెడ్‌కు తేడా తెలియకుండా అమరావతిపై జగన్ మాట్లాడారు. తర్వాత మళ్లీ సజ్జల ఏదో మాట్లాడుతున్నారు. తెలంగాణ సెక్రటేరియట్ గానీ అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కానీ కేవలం మంత్రులు, వారి సిబ్బంది, అధికారులు మాత్రమే ఉండేవారు. కానీ అమరావతిలో నిర్మించే సచివాలయంలో మంత్రులు, అధికారులతో పాటు కమిషనర్లు, శాఖాధిపతులు, కార్పొరేషన్లు...ఇలా అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా ప్రజలకు పాలనా విభాగాలు మొత్తం ఒకేచోట అందుబాటులో ఉండేలా నిర్మాణం చేస్తున్నాం. ప్రజలు ఇబ్బందిపడకూడదనే సీఎం చంద్రబాబు దూరదృష్టితో సచివాలయం డిజైన్ చేసారు. వైసీపీ నేతలు మాట్లాడేముందు పూర్తిగా అన్నీ తెలుసుకుని మాట్లాడాలి. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడవద్దు. రాజధాని నిర్మాణ పనులకు పారదర్శకంగా టెండర్లు పిలిచాం. ప్రజలను తప్పుదారి పట్టించేలా వైసీపీ నేతలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమరావతి నిర్మాణం చెప్పిన ప్రకారం పూర్తిచేస్తాం. ఉద్యోగాల కల్పన కోసం స్టార్ట్ ఇండస్ట్రీలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని వైసీపీ నేతలు అధికారం పోయిన తర్వాత ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియటంలేదు. అమరావతిని ఆపడం ఇంకా సాధ్యం కాదని తెలిసి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మంత్రి నారాయణ తప్పుబట్టారు.

# అదుపులోకి బ్లో అవుట్

- ఇరుసుమండ వద్ద పూర్తిగా ఆరిపోయిన మంటలు



ఇరుసుమండ (చైతన్యరథం): డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఅవుట్ మంటలు ఎట్టకేలకు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. శకలాలను ఓఎన్జీసీ విపత్తు నిర్వహణ బృందం పూర్తిగా తొలగించింది. వాటర్ అంబ్రెల్లా ద్వారా శీతలీకరణ పనులు చేపట్టారు. వెల్ క్యాపింగ్ పనులకు విపత్తు నివారణ బృందం సిద్ధమవుతోంది. బావి వద్ద అమర్చేందుకు బ్లోఅవుట్ ప్రివెంటర్‌ను ఓఎన్జీసీ సిద్ధం చేసింది. ఇరుసుమండలోని మోరి-5 డ్రిల్లింగ్ సైట్లోని బావిలో ఈ నెల 5న మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాగా, ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు.

బ్లో అవుట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఅవుట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఅవుట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు.

# విజయవాడ అభివృద్ధిలో సిద్దార్థ అకాడమీ

## - ఎంపీ కేశినేని శివనాథ్

- విద్యాసంస్థల స్వర్ణోత్సవ వేడుకలకు హాజరు
- సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం



విజయవాడ(చైతన్యరథం): సిద్దార్థ అకాడమీ విజయవాడ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచిందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సిద్దార్థ అకాడమీ విద్యాసంస్థల స్వర్ణోత్సవ ముగింపు వేడుకలు విజయవాడలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సీఎం చంద్రబాబుకు సిద్దార్థ అకాడమీ పాలక మండలి, కలెక్టర్ లక్ష్మీశ, ఉమ్మడి కృష్ణా జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి ఎంపీ కేశినేని స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సిద్దార్థ అకాడమీ విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల నుంచి అనేక ప్రతిభావంతులను గుర్తించి సమాజానికి పరిచయం చేసిందని, ఈ ప్రాంత ప్రజలు దేశ విదేశాల్లో స్థిరపడి ఆర్థికంగా ఎదగడంలో అకాడమీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నేడు విజయవాడ ప్రాంతం నుంచి విదేశాల్లో స్థిరపడిన వారిలో సుమారు 70 శాతం మంది సిద్దార్థ అకాడమీ నుంచి విద్యాభ్యాసం చేసి వెళ్లిన వారేనని అన్నారు. అకాడమీ పెద్దలు నిస్వార్థంగా ప్రతిభను గుర్తించి సీట్లు కేటాయించేవారని, ఎలాంటి సిఫారసులకు లొంగకుండా విద్యార్థులను ప్రోత్సహించడమే వారి ప్రత్యేకతగా నిలిచిందని ప్రశంసించారు. సిల్వర్ జూబ్లీ, నేటి గోల్డెన్ జూబ్లీ వేడుకలకు కూడా ముఖ్యఅతిథిగా చంద్రబాబు హాజరుకావడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఇది సిద్దార్థ అకాడమీకి దక్కిన విశేష గౌరవమని అన్నారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట-నందిగామ ప్రాంతంలో ఒక అగ్రికల్చరల్ కాలేజీ ఏర్పాటు చేయాలని, అలాగే సిద్దార్థ అకాడమీకి డీమ్డ్ యూనివ ర్సిటీ హోదా కల్పిస్తే విజయవాడ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందని తెలిపారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి చంద్ర బాబు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సిద్దార్థ అకాడమీ వంటి సంస్థలు మరింత విస్తరించి తరతరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఎంపీ ఆకాంక్షించారు.

# నెలలో ఒక రోజు గ్రామాల్లో, గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి

- పేద ప్రజలకు చికిత్స అందించి... సమాజానికి అండగా నిలవండి
- వైద్యులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి
- రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడకు గర్వకారణం
- ఎంతో మంది వైద్యులను రాష్ట్రానికి అందించింది
- పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో నూతన భవనాన్ని నిర్మించడం ఆనందంగా ఉంది



కాకినాడ (చైతన్యరథం): వైద్యో నారాయణో హరి అంటారు... అంటే వైద్యులు దేవుళ్లతో సమానమని అర్థం.. తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు మనకి పునర్జన్మనిస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వైద్యులుగా ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు, అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. శనివారం కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్‌లో పూర్వ విద్యార్థుల సంఘం (రామ్‌కోసా) చేపట్టిన నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... కాలం మారుతున్నా రంగరాయ మెడికల్ కళాశాల తన మూలలను ఎప్పుడూ వదల్లేదన్నారు. వైద్య విద్యతోపాటు మానవత్వం, సేవాభావం నేర్పే సంప్రదాయం కొనసాగిస్తోంది. ప్రతిరోజూ వేలాది మంది పేద రోగులుకు చికిత్స అందిస్తోంది. ఈ క్యాంపస్ నుంచి బయటకు వెళ్లే ప్రతి విద్యార్థి మంచి డాక్టర్‌గా మాత్రమే కాదు, మంచి మనిషిగా సమాజంలో నిలిచేలా కృషి చేస్తోందని కొనియాడారు.

### ఎంతో మంది పెద్దల కృషికి నిదర్శనం

రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడకు గర్వకారణం. 1958లో ప్రారంభమైన ఈ కళాశాల రాష్ట్రంలోనే ప్రముఖ ప్రభుత్వ వైద్య కళాశాలగా నిలిచింది. డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు అనుబంధంగా పని చేస్తూ ప్రతి సంవత్సరం వందలాది మంది వైద్యులను దేశానికి అందిస్తోంది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తోంది. ఈ కళాశాల వెనుక ఎంతోమంది పెద్దల కృషి ఉంది. డా. ఎం.వి. కృష్ణారావు, కల్నల్ డా. డి.ఎస్. రాజు కలసి చేసిన ప్రయత్నాల వల్లే ఈ కళాశాల రూపుదిద్దుకుంది. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి చేతుల మీదుగా 100మంది విద్యార్థులతో ఈ కళాశాల ప్రారంభం అయింది. అప్పటి నుంచి నేటి వరకు ఈ కళాశాల పేద కుటుంబాల పిల్లలకు వైద్య విద్య అందిస్తూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు.

### కళాశాల పునాదుల్లోనే సేవాగుణం

ఎందరో మహానుభావుల దాతృత్వం, ప్రభుత్వ సహకారంతో ఈ కళాశాల ఏర్పాటు అయింది. భావి తరాలకు ప్రతిభావంతులైన వైద్యులను అందించాలనే సహృదయంతో దాతలు కళాశాలకు పునాదులు వేశారు. రంగరాయ మెడికల్ కాలేజ్ పునాదుల్లోనే దాతృత్వం దాగి ఉంది. అందుకే ఇక్కడ చదువుకున్న వైద్యుల్లో సేవా గుణం కనిపిస్తుంది. ఇక్కడి చదువుకున్న పూర్వ విద్యార్థులు రామ్‌కోసా (రంగరాయ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) పేరుతో సంఘంగా ఏర్పడి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కాలేజ్ లో చదువుకొని వెళ్లిపోవడం కాదు... కాలేజ్ కు ఏదైనా చేయాలని దృఢ నిశ్చయంతో రూ.10.11 కోట్ల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయం. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాల ప్రైవేటు పరం కాదు. కొత్తగా నిర్మించబోయే ఈ భవనంలో బయోకెమిస్ట్రీ విభాగం, పరిపాలనా కార్యాలయాలు, లెక్చర్ హాళ్లు, నర్సింగ్ ల్యాబ్స్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. తమకు చదువు చెప్పిన కళాశాల కోసం ఇంత పెద్ద కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చిన రామ్‌కోసా సభ్యులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. మీ కృషి రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం, కళాశాల, పూర్వ విద్యార్థులు కలిసి పనిచేస్తే రంగరాయ మెడికల్ కళాశాల మరింత ముందుకు వెళ్లడం ఖాయమని పవన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

### యువత భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాం

ఎప్పుడూ యువత భవిష్యత్తు గురించే ఆలోచిస్తున్నాం. యువతలో విశాల దృక్పథం రావాలి. కుల, మత, ప్రాంత బేధాల ఆలోచనలు వద్దు. రంగరాయ వైద్య కళాశాల కావచ్చు, భీమవరం డి ఎన్ ఆర్ కాలేజీ కావచ్చు, అనేక విద్యా, వైద్య సంస్థలకు దాతలు పెద్ద మనసుతో దానాలు చేశారు. అవి అందరికీ ఉపయోగపడాలి అనే సదుద్దేశంతో చేశారు. విశాలంగా ఆలోచించాలి. కొందరు ఇరుకు మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారు. అలా ఉండవద్దని పవన్ సూచించారు.

### గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి

మన దేశంలో సేవలందిస్తున్న వైద్యులకు నాది చిన్న విన్నపం. గ్రామీణ, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత ఉంది. వైద్యులుగా మీరు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు, అవగాహన శిబిరాలు నిర్వహించాలని కోరుతున్నాను. ఇటీవల అరకు ప్రాంతంలో పర్యటించినప్పుడు అక్కడి మహిళలు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్నారని నా దృష్టికి వచ్చింది. నా వంతుగా, దాతల సహకారంతో అరకులో బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మిస్తున్నాను. మీలో ఉన్న అంకాలజిస్టులు, గైనకాలజిస్టులు, పీడియాట్రిషియన్లు, జనరల్ సర్జన్లు, కార్డియాలజిస్టులు.. ఇలా ఎందరో వైద్య నిపుణులు.. గ్రామీణులకు సేవలు అందించాలని కోరుతున్నాను. మీరు అందించే ఈ సేవలకు మా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసాగా ఉంటారని పవన్ స్పష్టం చేశారు.

### మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను ప్రారంభించిన పవన్ కళ్యాణ్

నూతన భవనాల శంకుస్థాపన నిమిత్తం రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకున్న పవన్ కళ్యాణ్.. జీఎస్ ఎల్ మెడికల్ కళాశాల, నియో సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను ప్రారంభించి పరిశీలించారు. వాహనంలో ఉండే అధునాతన సాంకేతికతను అడిగి తెలుసుకున్నారు. ఈ వాహనాలు కాకినాడ జిల్లా పిఠాపురం నియోకవర్గ పరిధిలోని ప్రజలకు ఉచితంగా చికిత్స అందిస్తాయి. వాహనంలో ఉండే అధునాతన డిజిటల్ స్కానర్‌లు దంతాల చిత్రాలు, 3డి స్కాన్ లు తీసి సమస్యలను త్వరగా గుర్తించడానికి సహాయపడతాయి. మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాల ప్రారంభం అనంతరం రోగులకు, చిన్నారులకు డెంటల్ కిట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, శాసనసభ్యులు పంతం నానాజీ, వనమాడి వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్పీ బిందు మాధవ్, డాక్టర్ గన్ని భాస్కరరావు, రామ్ కోసా అధ్యక్షుడు డాక్టర్ ఎంవీవీ ఆనంద్, డాక్టర్ అనూష, రంగారాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్, కాకినాడ జీజీహెచ్ సూపరెండెంట్ డాక్టర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఈ-స్పోర్ట్స్‌తో యువతకు అవకాశాలు

- దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందిస్తాం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- ఈ-స్పోర్ట్స్ అభివృద్ధికి ఏసర్ ప్రతిపాదనలు
- సానుకూలంగా స్పందించిన మంత్రి
- ఆసియా పసిఫిక్ ప్రిడేటర్ లీగ్‌కు హాజరు

న్యూఢిల్లీ: ఆసియా పసిఫిక్ ప్రెడేటర్ లీగ్ 2026 గ్రాండ్ ఫైన ల్స్‌కు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ూషెవతీ సంస్థ ప్రతినిధులు మంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఈ-స్పోర్ట్స్ అభివృద్ధి కోసం చేపట్టనున్న ప్రణాళికలను మంత్రికి వివరించారు. ముఖ్యంగా రాయచోటిలో ఈ-స్పోర్ట్స్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రతిపాదనపై మంత్రి సానుకూలంగా స్పందించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ-స్పోర్ట్స్ రంగం యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తోందని, ఆంధ్రప్రదేశ్‌లో ఈ-స్పోర్ట్స్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రెడేటర్ లీగ్ వంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు యువత కు ప్రేరణ నిస్తూ భారత ఈ-స్పోర్ట్స్ సామర్థ్యాన్ని చాటుతున్నాయని అన్నారు.

## నూజివీడులో సంక్రాంతి సంబరాలు

- ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారథి
- విజేతలకు బహుమతుల ప్రదానం



నూజివీడు/ఏలూరు (చైతన్యరథం): నూజివీడు మండలం మీర్జా పురంలో నియోజకవర్గ స్థాయిలో జరిగే సంక్రాంతి సంబరాలను గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. వివిధ పోటీలకు వచ్చిన పశువులు, గేదె దూడలు, దున్నలను తిలకించా రు. టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పా టు చేసిన సభలో మాట్లాడుతూ దేశ ప్రగతిలో పాడి పంటలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో పాడి పరిశ్రమది ప్రముఖ స్థానం. సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగ అన్నారు. ఉద్యోగ ఉపాధి నిమిత్తం పిల్లలు సుదీర ప్రాం తాల్లో దేశ విదేశాల్లో ఉండే వారంతా తమ సొంత గ్రామాలకు వచ్చి కుటుంబంతో సంతోషంగా గడుపుకునే ఏకైక తెలుగు పండుగ సంక్రాంతి అన్నారు. రైతుల ప్రగతికి ఆర్థికాభివృద్ధికి కృష్ణ మిల్క్ డెయిరీ వారు సుమారు రూ.2 లక్షల రుణాలు అందిస్తు న్నారని రైతుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వివిధ గేదలు, దూడల, పాల పోటీలో విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సంక్రాంతి పోటీలకు ప్రోత్సాహక బహుమతిగా మంత్రి రూ.10 వేలు, ఏలూరు ఎంపీ పి.మహేష్ కుమార్ రూ.10 వేలు చొప్పున కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. 9, 10, 11వ తేదీల్లో కబడ్డీ, ముగ్గులు, పశువుల అందాల పోటీలు జరుగుతాయి. పోటీల్లో పాల్గొన్న విజేతలకు చివరి రోజున నగదు బహుమతులు మంత్రి అందజేస్తారు. కబాడీ పోటీ విజేతలకు ప్రథమ బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు, ముగ్గులు, పాలు, పాడి పశువుల అందాల పోటీ విజేతలకు ప్రథమ బహుమతి, రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేస్తారన్నారు. మూడు రోజుల పాటు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. 10వ తేదీన పాడి పశువుల, పాల పోటీలు, ఆవు దూడ అందాల పోటీలు, 11వ తేదీన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. మూడురోజులు గంగిరెడ్డి విన్యాసాలు, గొబ్బమ్మలు, ఆటల పోటీలు రక రకాల విన్యాసాలు జరుగుతాయి.

# తిరుమల పవిత్రతపై వైసీపీ ముష్కర దాడి

- తిరుమలలో ఖాళీ మద్యం బాటిళ్లు పెట్టించి కుట్ర
- భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారు
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

మంగళగిరి(చైతన్యరథం): తిరుమల పవిత్రతను లక్ష్యంగా చేసుకుని వైసీపీ ముష్కర మూక కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ ధ్వజమెత్తారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాల యంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయం అంటే హిందువులందరికీ పరమ పవిత్రమైన క్షేత్రం. ప్రపంచం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు నమ్మకంతో వచ్చే ఈ దైవస్థానాన్ని గత ఐదేళ్ల వైసీపీ పాలన లో అశ్రద్ధగా, వ్యాపార కేంద్రంలా మార్చారని మండిపడ్డారు. దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా నియమించడం, దర్శనాలను కమర్షియల్‌గా మార్చే వారిని పాలకవర్గంలోకి తీసుకురావడం ద్వారా తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. గతంలో కొందరు నేతలు, వారి అనుచరులు 30-40 మందితో డబ్బులు తీసుకుని దర్శనాలకు తీసుకెళ్లడం బహిరంగ రహస్య మని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు భక్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించి సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎక్కడా చిన్న అపశృతి కూడా జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్తర ద్వారదర్శనం జరిగిందని గుర్తు చేశారు. అయినా సరే ఒక చిన్న ఫొటోను ఆధారంగా చేసుకుని వైసీపీ నేతలు, వారి అనుబంధ మీడియా అర్థం లేని ఆరోపణలు చేస్తూ తొక్కిసలాట జరుగుతుందన్న భయాన్ని సృష్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇది పూర్తిగా విష ప్రచారమేనని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడే నీచ రాజకీయమని మండిపడ్డారు. శ్రీవారి దర్శనం, ప్రసా దం




విషయంలో చిన్న తప్పిదం జరిగినా హిందువులు తమ ఇంట్లో జరిగి నట్టే భావిస్తారని వైసీపీ గుర్తించాల్సిన అవసరం ఉందని హితవుపలికారు.

### భూమన అనుచరులతో కుట్రలు

లడ్డూ ప్రసాదం, కల్తీ నెయ్యి అంశంలో సిట్ విచారణలో బంగారం, నగదు సీజ్ అయిన విషయం అందరికీ తెలుసు. అలాంటి అంశాలపై కూడా జగన్‌రెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడటం హిందూ ధర్మంపై ఆయనకు ఉన్న అవగాహన ఏంటో స్పష్టమవుతోంది. పండగల సమయంలో సెట్టింగులు వేసుకుని నటించడం తప్ప గుడులకు వెళ్లిన చరిత్ర వైసీపీ నాయకత్వానికి లేదని ఆరోపించారు. వైకుంఠ ఏకాదశి రోజున ప్రశాంతంగా జరిగిన దర్శనాన్ని చెడగొట్టాలనే ఉద్దేశంతో తిరుమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి సాక్షి విలేకరుల ద్వారా దుష్ప్రచారం చేయించారని తీవ్ర ఆరోపణలు చేశారు. భూమన అనుచరుల చేత ఈ కుట్రలు పన్నించి తర్వాత ప్రెస్ ముందుకు వచ్చి ఏడుపు నటించడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం వైసీపీ దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ద్రాక్షారామం, కపిలేశ్వర ఆలయ ఘటనల్లో కూడా శాస్త్రయుక్తంగా జరిగిన పునఃప్రతిష్టలను రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేశారని తెలిపారు. గత వైసీపీ హయాంలో ఆలయాల పేరుతో అక్రమ వసూళ్లు, నకిలీ ఖాతాలు, రథ నిర్మా ణం పేరుతో చెక్కుల దుర్వినియోగం జరిగి, విజిలెన్స్ విచారణల్లో అధికారులు సస్పెండ్ అయిన విషయాన్ని గుర్తు చేశారు. బంగారు చీరల వ్యవహారంలోనూ ఎలాంటి రికార్డులు లేకుండా డ్రామా చేసిన తీరుపై విచారణ కొనసాగుతోందన్నారు. తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడి వంటి అనేక అవినీతి ఘటనలు వైసీపీ పాలనలోనే జరిగాయని, కోట్ల రూపాయల విలువైన తలనీలాలు అక్రమంగా విదేశాలకు తరలించిన కేసులు బయటపడ్డాయని తెలిపారు. దేవుడంటే భయం, భక్తి లేని ఈ బ్యాచ్ ఇప్పటికీ వెకిలి చేష్టలతో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.

### కుట్ర కోణం బట్టబయలు

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి ఆలయంలో ఫీడ్‌బ్యాక్ బుక్స్ ఏర్పాటు చేయగా 99 శాతం సానుకూల స్పందన వచ్చిందని చెప్పారు. ఈసారి దుర్గమ్మ ఆలయానికి 16 లక్షల మంది భక్తులు వచ్చినా ఎక్కడా తోపులాట లేకుండా దర్శనం జరిగిందని, దీనికి ప్రధాన కారణం వీఐపీ దర్శనాల తగ్గింపేనని తెలిపారు. గతంలో ఒక మంత్రి పంపితే 20-25 మంది వెళితే ఇప్పుడు క్రమశిక్షణతో పరిమితిని పాటిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు దేవుడిపై భయం, భక్తితో వ్యవహరించాలని, ఆలయాలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికారు. సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్, ఫాస్ట్‌ట్యాగ్ డేటా ఆధారంగా కుట్రకారులను క్షణాల్లో పట్టుకు న్నామని తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు..దేవుడూ చూస్తూనే ఉన్నాడు.. వైసీపీకి మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతుణ్ని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

# ఆయుర్వేదం, అల్లోపతికి సమ ప్రాధాన్యం

- పేద వర్గాలకు మెరుగైన వైద్యమే లక్ష్యం
- మంత్రి నిమ్మల రామానాయుడు
- పాలకొల్లులో ఆయుర్వేద ఆసుపత్రికి శంకుస్థాపన

పాలకొల్లు(చైతన్యరథం): రాష్ట్రంలో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.30 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా స్థలాన్ని పరిశీలించి రూ.12.60 కోట్లతో నిర్మితమవుతున్న కొత్త ఆసుపత్రి భవన ప్రాంతంలో జరుగుతున్న సుందరీకరణ పనులను, ఎస్సీ బర్రియల్ గ్రౌండ్ పనులను, కొత్తకోలై



చెరువు వద్ద, బ్రాడీపేట తూర్పు కాపుల కళ్యాణ మండప పనులను మంత్రి పరిశీలించారు. ఆయా పనులపై అధికారులతో సమీక్ష చేసిన మంత్రి మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులతో పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు నిలిచిపోవడమే కాకుండా టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి కొత్త ఊపిరి పోసిందన్నారు. వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం అత్య ధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపరిచామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యం అందేలా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామన్నారు. ఆయుర్వే ద, అల్లోపతి వైద్యసేవలు రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తు న్నామని, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శక తకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సజ్జలా..ఎవరి ఆదేశాలతో మాట్లాడుతున్నారు?

- పార్టీలో హోదా కూడా లేని వార్డు మెంబర్ స్థాయి నీది
- ప్రభుత్వ విధానాలపై మాట్లాడటం సిగ్గుచేటు
- గతంలో అమరావతిపై ఇష్టానుసారం వ్యాఖ్యలు
- పగడ్బందీగా రాజధానిని నాశనం చేశారు
- సీమ ఎత్తిపోతల ఆగిందంటే గత పాలనే కారణం
- ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు.. దీనిపై చర్చకు సిద్ధమా?
- ఎమ్మెల్సీ బీటీ నాయుడు ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): పార్టీలో ఎలాంటి హోదా లేని, ప్రజల్లో కనీస ఆమోదం కూడా లేని వార్డు మెంబర్ స్థాయి నేత సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ విధానాలు, శాసనసభ, పార్లమెంట్ అంశాలపై మాట్లాడటం సిగ్గుచేటు అని టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాజధాని అమరావతి గురించి వైసీపీ కార్యాలయం నుంచి సజ్జల ప్రెస్‌మీట్ పెట్టారు.. అయితే ఏ హోదాలో ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నారో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు. కనీసం వార్డు మెంబర్ కూడా కానీ వ్యక్తి..ప్రభుత్వ విధానాలపై మాట్లాడటం వెనుక ఎవరి ఆదేశాలు ఉన్నాయో ప్రజలకు తెలుసునన్నారు. జగన్‌రెడ్డి తాడేపల్లిలో ఉండి తన మాజీ సలహాదారుడి ద్వారా మాట్లాడిస్తున్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయని వ్యాఖ్యా నించారు. సొంత పార్టీలోనే సజ్జలపై వ్యతిరేకత ఉందని, ఆయన వల్లే గత ప్రభుత్వం నాశనం అయిందని వైసీపీ నేతలే బయట చెప్పుకుంటున్నారని తెలిపారు. ప్రధాన సలహాదారుడిగా ఉన్న సమయంలో సజ్జల ఇచ్చిన సూచనల ఫలితంగానే వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిందని విమర్శించారు. అమరా వతి రాజధాని విషయంలో గతంలో అదే నేతలు భ్రమరావతి అని, స్మశానం అని విరుద్ధ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. పగడ్బం దీగా అమరావతిని నాశనం చేసిన వారు ఇప్పుడు మళ్లీ అదే రాజధానిపై మాట్లాడటం విడ్డూరమన్నారు. అమరావతి అభివృద్ధి ఎలా జరుగుతుందో తెలుసుకోవాలంటే మార్కెట్ అనాలిసిస్, నివేదికలను పరిశీలించాలని సూచించారు. రాజధాని ప్రాంత రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన భూముల విలువ సుమారు మూడు లక్షల కోట్లని, ఆ భూములను బ్యాంకుల్లో భద్రతగా ఉంచి వచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రస్తుతం సుమారు రూ.50 వేల కోట్లలతో పనులు జరుగుతున్నా యని తెలిపారు. ఇంకా రాజధాని నిర్మాణ పనులు జరుగుతాయని, రాజధానితో పాటుగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. నిధులు ఎక్కడి నుంచి వస్తాయో తెలియదన్నట్లు ప్రజల్లో గందరగోళం సృష్టించ డం దురుద్దేశపూరితమని ధ్వజమెత్తారు. ఇది ప్రభుత్వ ధనం కాద ని, ప్రజలే రాజధాని కోసం ఇచ్చిన భూముల విలువతో జరుగుతున్న అభివృద్ధి అని స్పష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో చేసిన నిర్వాకాన్ని ప్రజలు చూశారని, అందుకే వైఎస్సార్సీపీకి చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ల గురించి స్పందిస్తూ, గత ఐదేళ్లలో పనులు నిలిచిపోయాయంటే దానికి అప్పటి ప్రభుత్వమే కారణమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో రాయలసీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించగా, వైసీపీ పాలనలో నిర్లక్ష్యం జరిగిందని ఆరోపిం చారు. దీనిపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అమరావతి రాజధాని అభివృద్ధిని అడ్డుకోవడం, రాష్ట్ర అభివృద్ధిపై విషం చిమ్మడమే లక్ష్యంగా కొందరు కుట్రలు చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీటీ నాయుడు పిలుపునిచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, యువత ఉద్యోగాలు, ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని, అమరావతి రాజధానిగా అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన తెలియజేశారు.

# వైసీపీ నేతల భూకబ్జా యత్నం

- మోషేన్‌రాజు, జోగి రమేష్ అనుచరుడి నిర్వాకం
- ప్రభుత్వం కేటాయించిన స్థలంపై దౌర్జన్యం
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంసెట్టి సుభాష్





మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం కార్మిక శాఖ మంత్రి వాసంసెట్టి సుభాష్, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ వెంకటశివుడు యాదవ్ శనివారం అర్జీలు స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండికి చెందిన రంగబాబు తన సమస్యను వివరిస్తూ వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ అనుచరుడు అయిన శ్రీనివాసరెడ్డి, అలాగే మండలి చైర్మన్ మోషేన్ రాజు కలిసి తమకు చెందిన సుమారు 36 ఎకరాల భూమిని ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా రిజి స్ట్రేషన్ చేయించేందుకు ప్రయత్నిస్తున్నారు. తమకు సంబంధిం చిన పట్టాదారు పాస్‌బుక్స్, అడంగల్, రెవెన్యూ రికార్డులు అన్నీ తమ పేర్లపైనే స్పష్టంగా ఉన్నాయి. భూకబ్జాదారుల వద్ద ఒక్క డాక్యుమెంట్ కూడా లేకుండా.. తమ సంతకాలు లేకుండానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పెండింగ్‌లో పెట్టి అక్రమంగా ముం దుకు తీసుకెళుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ వీరవల్లి సురేష్, జూనియర్ అసిస్టెంట్ బషీరాబానులు డబ్బులు తీసుకుని సహకరిస్తున్నారు. గత కొన్ని నెలలుగా అదే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద శాంతి యుతంగా పోరాటం చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని అభ్యర్ధించారు.

### వైసీపీ నాయకుల దౌర్జన్యం

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన సునీత గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూములను ప్రభుత్వం 2012 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, హిందూ స్మశాన వాటిక అవసరాల కోసం స్వాధీనం చేసుకుం ది. దానికి బదులుగా ప్రభుత్వం తమకు మరోచోట భూమిని కేటాయించింది. వైసీపీ ప్రభుత్వంలో కొంతమంది వైసీపీ నాయకులు ఈ భూమి వారిదని.. ఇక్కడ ఉండకూడదు అంటూ దౌర్జన్యంగా దున్ని బయటకు వెళ్లిపోవాలని బెదిరించారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిని ఆన్‌లైన్ చేయండి

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రేమల్లే గ్రామానికి చెందిన గీతారాణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో వారసత్వంగా తమ అమ్మ గారి ద్వారా ఒక ఎకరం భూమి, తమ అక్కకి ఒక ఎకరం 47 సెంట్లు భూమి వచ్చాయి. ఈ భూములు పోలవరం కాలువ పక్కన ఉన్నాయి. అయితే గత ప్రభుత్వం నిర్వహించిన రీ-సర్వేలో నిబంధనలకు విరుద్ధంగా తన పేరుతో ఒక ఎకరం బదులుగా కేవలం 36 సెంట్లు మాత్ర మే నమోదు చేశారు. ఈ విషయమై గత కొన్ని సంవత్సరాలుగా తహసీల్దారు, వీఆర్వో, గ్రామ సర్వేయర్, మండల సర్వేయర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమ భూమిని పూర్తి విస్తీర్ణంతో ఆన్‌లైన్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారు. సర్వే నంబర్లు 371 (1.02 ఎకరాలు), 371/1డీ1బీ (17 సెంట్లు), 373/242 (45 సెంట్లు)లకు సంబంధించి లింక్ డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, పాస్‌బుక్కులు మొదట తమ అమ్మ పేరున ఉండగా, అనంతరం చట్టబద్ధంగా తమ పేరునకు మారినప్పటికీ ఒక ఎకరం భూమిని ఇప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిని మరొకరి పేరుపై ఆన్‌లైన్ చేశారు

విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం సీతారాం పురం గ్రామానికి చెందిన రామునాయుడు, రాంబాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెం.57-1లో సోంపురం జంక్షన్ సమీపంలో ఉన్న తమ 0.89 సెంట్ల భూమి తమ స్వాధీనంలోనే ఉండగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, స్టేట్ మెంట్లు తీసుకోకుండా భూమి పరిశీలన చేయకుండా నిబంధన లకు విరుద్ధంగా వేరొకరి పేరున ఆన్‌లైన్ చేయడం జరిగింది. అంతేకాకుండా అసలు విస్తీర్ణం 0.89 సెంట్లు కాగా, రికార్డులు సరిచూడకుండానే 0.59 సెంట్ల భూమిని వేరే వ్యక్తి పేరున నమోదు చేశారు. ఈ భూమి తమ జీవనాధారమని, అక్కడే పశువుల పాక, గడ్డిమేటు, చిన్న ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్నాం. దీనిపై తహసీల్దారు, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### నిబంధనలకు విరుద్ధంగా రికార్డులు మార్చారు

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామా నికి చెందిన రమాదేవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామంలో సర్వే నెం.180లో దస్తావేజు నెం.1463 ప్రకారం తమకు 0.50 సెంట్ల భూమి రావాల్సి ఉండగా అందులో కొంత భాగానికే ఖాతా నెం.2993 మంజూరు చేయబడింది. మిగిలిన భూమిని తనకు తెలియ కుండా, తన బంధువులైన బీసీ షెడ్యూల్ వారివి అంటూ ఖాతా నెం.3309, 5070లలో ఇతరుల పేరున పాస్‌బుక్కులు జారీ చేశారు. ఈ ప్రక్రియలో తాడేపల్లి తహసీల్దారు కార్యాలయానికి చెందిన కొంతమంది అధికారులు, గ్రామసచివాలయ సిబ్బంది లంచాలు తీసుకుని దస్తావేజుల ప్రకారం సర్వే చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా 2022లో రికార్డులు మార్చారు. వారి పై చర్యలు తీసుకుని తమకు చట్టబద్ధంగా రావాల్సిన భూమిని తమ పేరున ఆన్‌లైన్ చేయాలని కోరారు.

### కుట్రపూరితంగా భూమి కబ్జా యత్నం

కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం ఎల్ కొట్టాల గ్రామానికి చెందిన వడ్డె గోవిందు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.275లో గల ఎకరం 1.77 సెంట్ల పొలా న్ని తమ పెద్దల కాలం నుంచి తానే సాగుచేసుకుంటూ జీవిస్తు న్నాను. అయితే ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డుల్లో ఆ భూమి షేక్ అఫ్రీన్ బేగం పేరుమీద చూపిస్తుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కుట్రపూరితంగా రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి తన భూమిని వేరొకరి పేరున ఆన్‌లైన్ చేశారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు

మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలం బోయలపల్లి గ్రామానికి చెందిన నందిగం యేసు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్ సర్వే నెం.45లో ఉన్న ఎకరం 1.28 సెంట్ల భూమిని సుమారు 36 సంవత్సరాల క్రితం టీడీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి హయాంలో అసైన్‌మెంట్ కమిటీ ద్వారా డీకే పట్టా, పట్టాదారు పాస్‌బుక్‌తో చట్టబద్ధంగా తమకు మంజూరు చేశారు. అప్పటి నుంచి ఈ భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. అయితే ఇటీవల తమ గ్రామా నికి చెందిన పి.వెంకట నారాయణ, పి.రవణమ్మ, పి.లక్ష్మయ్య, పి.గోవిందు, పి.సత్యమయ్య, పి.బాల నాగమ్మ, పి.చిన్నయల్లయ్య కుమారుడు పి.హరిబాబు, పి.వెంక టేశ్వర్లు, పి.నవీన్ తదితరులు కలిసి తమ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ తమను భూమిలోకి వెళ్లనివ్వ కుండా అడ్డుకుంటున్నా రు. పంట సాగు చేయబోతే భయభ్రాం తులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని మరొకరి పేరుపై మార్చారు

గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన షేక్ సాహెబ్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గుర్రాలచావడి-గుంజవోలు గంటపాలెం గ్రామంలో సర్వే నెం.428/ఏలో 0.63 సెంట్ల భూమి ఉంది. తమ పేరున ఉన్న భూమిని అక్రమంగా షేక్ కాలిషావలి అనే వ్యక్తి పేరుపై అక్రమంగా నమోదు చేశారు. ఈ భూమి తనదేనని జిల్లా సర్వేయర్ నివేదిక ఉన్నప్పటికీ ఇప్పటి వరకు తన పేరున పట్టా జారీ చేయడం లేదు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## మంత్రి వాసంశెట్టిని కలిసిన టీఎన్‌టీయూసీ నేతలు

### కార్మికుల సమస్యలపై వినతిపత్రం



మంగళగిరి(చైతన్యరథం): కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని శనివారం తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టీఎన్‌టీయూసీ) రాష్ట్ర నాయకులు ఆంధ్రప్రదేశ్ మర్యాదపూర్వ కంగా కలిశారు. రాష్ట్రంలోని కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలు, భవన నిర్మాణ కార్మికులు తదితర విభాగాలకు సంబం ధించిన సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, కనీస వేతనాలు, ఈఎస్‌ఐ, పీఎఫ్, భద్రతా చర్యలు, ఉద్యోగ భద్రత వంటి అంశాల ను ప్రస్తావించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీ లించి నిబంధనల ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికులకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు, లెనిన్ బాబు, పరమేశ్వరరావు, ఆర్.శ్యామ్ సింధుజ, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఒడ్డే ఓబన్న జయంతి

### *అనంతపురంలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం - హాజరుకానున్న మంత్రి సవిత*



అమరావతి (చైతన్యరథం): రేనాటి వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంత్యోత్సవాన్ని ఆదివారం రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నారు. జయంతి నిర్వహణకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అనంతపురంలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. గతేడాది వడ్డే ఓబన్న జయంతి నిర్వహణకు శాశ్వత జీవో జారీచేసింది. దీనిలో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఓబన్న జయంతిని ఆదివారం నిర్వహించనున్నారు. అనంతపురంలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవ నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. నగరంలోని సప్తగిరి సర్కిల్ లలిత కళాపరిషత్ లో జరిగే వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో మంత్రి సవిత హాజరుకానున్నారని మంత్రి కార్యాలయం తెలిపింది.

చైతన్యరథం

# మళ్లీ అధికారంపై జగన్ పగటి కలలు

**- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎద్దేవా**

**- రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత**

**- పశ్చిమగోదావరిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి**

భీమవరం (చైతన్యరథం): వైసీపీ నేతలు మళ్లీ తాము అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని, అయితే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ జీవితంలో ముఖ్యమంత్రి కాలేడని రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శనివారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రాతినిధ్యవ వహిస్తున్న ఉండి నియోజవర్గంలో రూ. 12 కోట్లతో కోపల్లె వంతెనకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు డిప్యూటీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, స్థానిక కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 20 ఏళ్లుగా ఎంతో మంది కృషి చేస్తున్నా సాధ్యం కానీ కోపల్లె బ్రిడ్జి నిర్మాణానికి సహకరించిన మంత్రికి అభినందనలు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించి వచ్చే ఆరు నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

**గుంతల రహితంగా రోడ్లను తీర్చిదిద్దుతాం**

ఈ ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... రఘురామకృష్ణరాజు గత ప్రభుత్వంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఛాలెంజ్ చేసి పోరాటం చేశాదరన్నారు. వైసిపిని ఓడించే వరకు పంతం పట్టి యుద్ధమే చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో కూడా ఎప్పుడూ లేని విధంగా ఒక ఏడాదిలో రహదారుల అభివృద్ధికి రూ.3 వేల కోట్లు నిధులు విడుదల చేసాం. గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా ఆర్ అండ్ బి శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఐదేళ్లలో కనీసం రహదారులకు మరమ్మత్తులు కూడా చేయించలేదు. రాష్ట్ర ప్రజలు వైసిపిపై విరక్తి చెందే 164 సీట్లతో అపూర్వ విజయం కూటమికి అందించారు. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ రాష్ట్రంలో రోడ్ల దారుణ పరిస్థితిని దగ్గరగా పరిశీలించారు. నేడు ఆ రోడ్లను అభివృద్ధి చేయడానికి సీఎం



చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. గుంతల రహిత రహదారుల లక్ష్యంగా రూ. 1000 కోట్లతో 23,000 కిలోమీటర్ల రహదారులను తీర్చిదిద్దాం. గతంలో పారిపోయిన పరిశ్రమలు నేడు పరిగెత్తుకొస్తున్నాయి. సూపర్ సిక్స్ పథకాలను 90% అమలు చేసాం. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదు. రాజధాని ఎక్కడ ఉంది అంటున్నారు.. ఆయన నివాసం ఉన్నది రాజధాని కాదా? గతంలో పోలవరాన్ని వైసీపీ పక్కన పెడితే నేడు మేము పరుగులు పెట్టిస్తున్నాం. రాష్ట్రంలో ప్రస్తుతం రూ.3,380 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో జిల్లాలో మొత్తం 1497 కి.మీ ఆర్ అండ్ బీ రోడ్లు ఉండగా రూ. 232.52 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నాం. భీమవరంలో రూ. 54.43 కోట్లు, ఉండిలో రూ. 54.20 కోట్లు, తాడేపల్లిగూడెంలో రూ. 31.06 కోట్లు, ఆచంటలో 13.08 కోట్లు, పాలకొల్లులో రూ. 42.64 కోట్లు, నర్సాపురంలో రూ. 10.27 కోట్లు తణుకులో రూ. 26.84 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. ఉండి నియోజకవర్గంలో.. రూ. 5 కోట్లతో చేబ్రోలు –ఉండి రోడ్డు... రూ. 4 కోట్లతో భీమవరం –గుడివాడ రోడ్డు... రూ. 12 కోట్లతో భీమవరం –గుడివాడ రోడ్డులో బొండాడ డ్రైన్ పై కోపల్లె వంతెన పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసాం. వీటితో పాటు అదనంగా గుంతల రహిత రహదారుల కార్యక్రమం, వివిధ పథకాల కింద మరికొన్ని నిధులు మంజూరు చేశామని మంత్రి జనార్దన్ రెడ్డి చెప్పారు.

**భీమవరంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఘన స్వాగతం**

పశ్చిమగోదావరి జిల్లాకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి లోసరి వద్ద జిల్లా ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం భీమవరంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు నివాసానికి మంత్రి చేరుకోగా ఘనస్వాగతం లభించింది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఉండి నియోజకవర్గం టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి ఆంజనేయులు.. మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భీమవరం నుంచి కోపల్లె వంతెన వరకు నిర్వహించిన ర్యాలీలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా భీమవరంలో గజమాలతో ఆత్మీయ స్వాగతం లభించింది. మంత్రికి కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు నీరాజనాలు పలికారు.

**తణుకు నియోజకవర్గంలో..**

తణుకు నియోజకవర్గంలో రూ.3.5 కోట్లతో ఉరదలపాలెం --దువ్వ రోడ్డు, దువ్వ -- ఆరుళ్ల రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి పూల కిరీటంతో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం ఆద్యంతం మంత్రిపై ఆడపడుచులు పూల వర్షం కురిపించి, హారతులు పట్టారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ...తణుకు నియోజక వర్గంలో..రూ. 3 కోట్లతో మార్టేరు --ప్రక్కిలంక రోడ్డుకు.. రూ. 2 కోట్లతో తణుకు – భీమవరం రోడ్డుకు..రూ. 3.5 కోట్లతో ఉరదల పాలెం --దువ్వ రోడ్డు, దువ్వ --ఆరుళ్ల రోడ్డు.. రూ. 4.80 కోట్లతో అత్తిలి– అల్లంపురం రోడ్డు, ఎర్రాయి చెర్వు –వేమవరం రోడ్డు, టీబీ రోడ్డు నుండి ఇందిరా నగర్ రోడ్లకు...రూ. 3.8 కోట్లతో మంచిలి --కోరుకొల్లు రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసామని తెలిపారు. రాబోయే మూడు నెలల కాలంలో రహదారుల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

## భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**- యువతతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**




న్యూఢిల్లీ (చైతన్యరథం): న్యూఢిల్లీలోని భారత్ మండపంలో శనివారం నిర్వహించిన భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 – మేక్ ఇన్ ఇండియా స్టార్టప్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు. యువత ఆలోచనలు, ఆవిష్కరణలు దేశాభివృద్ధికి దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీలో క్రీడాభివృద్ధికి సహకరించండి

**- కేంద్రమంత్రిని కోరిన రాష్ట్రమంత్రి మండిపల్లి**

న్యూఢిల్లీ (చైతన్యరథం): కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియా, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేతో ఏపీ క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.75.00 కోట్ల క్రీడా నిధులను మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కేంద్ర సహకరించాలని కోరారు. గుంటూరు, కాకినాడలో జాతీయ ఉత్తమ క్రీడాకేంద్రాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి జిల్లాకు అదనపు ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని, అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఫుట్‌బాల్ మైదానం ఏర్పాటు చేయాలని, ఖేలో ఇండియా ద్వారా



రూ.675 కోట్ల క్రీడా మౌలిక సదుపాయాల కల్పించాలనే ప్రతిపాదనలను కేంద్రమంత్రి ముందుంచారు. యువతలో క్రీడా ప్రతిభ వెలికితీయడమే తమ లక్ష్యమని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## డీకేపర్తిలో అభివృద్ధి కార్యక్రమాలు

**- ఇంటింటి కొళాయిలు ప్రారంభం**

**- అంగన్‌వాడీలకు 5జీ ఫోన్ల పంపిణీ**

**- పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

విజయనగరం(చైతన్యరథం): రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, ఎన్‌ఆర్ఐ సాధికార శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం గంట్యాడ మండలం డీకేపర్తి గ్రామాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా రూ. 11 లక్షల 20 వేల వ్యయంతో చేపట్టిన తాగునీటి పథకం, ఇం టింటి కొళాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన పలు కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా మంత్రిగారి సొంత నిధులతో 600 దుప్పట్లు, సౌత్ ఏషియా ఎల్పీజీ సంస్థ సిఎస్ఆర్ నిధులతో 800 సోలార్ లాంతర్లను పంపిణీ చేశారు.అదేవిధంగా డీఆర్‌డీఏ వెలుగు గ్రామ సంఘం ద్వారా 46 మంది స్వయం సహాయక మహిళలకు రూ.23 లక్షల విలువైన వడ్డీ లేని ఉన్నతి రుణాల



చెక్కులను పంపిణీ చేశారు.ఐసీడీఎస్ శాఖ ఆధ్వ ర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పర్య టనలో భాగంగా డీకే పర్తి బ్రిడ్జ్‌ని పరిశీలించిన మంత్రి బ్రిడ్జ్‌కు అను సంధానమైన రహదారిని వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**కోటారుబిల్లిలో అంగన్‌వాడీలకు 5జీ ఫోన్ల పంపిణీ**

అంగన్‌వాడీ వ్యవస్థను డిజిటలైజ్ చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసిందని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రలు, ఎన్‌ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గర్భిణులు, శిశువుల ఆరోగ్యంపై అంగన్‌వాడీ కార్యకర్త లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తన దృష్టిలో ఐసీడీఎస్ అత్యంత కీలకమైన శాఖ అని, క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీల పనితీరు సమాజంపై నేరుగా ప్రభావం చూపు తుందని వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. 5జీ ఫోన్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరులో పారదర్శకత పెరుగుతుందని, రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాలలో డీఆర్ డీఏ పీడీ శ్రీనివాస్ పాణి, ఐసీడీఎస్ పీడీ విమాలారాణి, ఎంపీడీవో, తహసీల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అవినీతికి బెంగళూరు ప్యాలెస్ వేదిక

- అక్కడ యలహంకలో ఎందుకు మకాం వేస్తున్నారు
- ఏపీలో కుట్రల అమలుకు అదే బ్యాక్ ఆఫీస్
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల

అమరావతి(చైతన్యరథం): జగన్ అవినీతి కార్యకలాపాలకు బెంగళూరు ప్యాలెస్ వేదికగా మారిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. బెంగళూరులోనే జగన్ మకాం వేయడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నారు.. తన అవినీతి సంపదను జగన్ బెంగళూరు ప్యాలెస్‌కు తరలిం చారు..బెంగళూరు జగన్ జన్మస్థలం కాదు.. సొంత నియోజక వర్గం కానే కాదు. జగన్ పార్టీ కేంద్ర కార్యాలయం కూడా కాదు.. కనీసం హైదరాబాద్ లోటస్ పాండ్ నివాసం కాదు... అలాంట ప్పుడు జగన్ బెంగళూరు యలహంక ప్యాలెస్‌లో ఎందుకు మకాం వేస్తున్నారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు కూడా జగన్ బెంగళూ రు కేంద్రంగానే అనేక కుట్రలకు తెరలేపారు. నాడు వైఎస్ హయాంలో బెంగళూరు ప్యాలెస్ కేంద్రంగానే అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇలా అవినీతి కార్యకలాపాలకు పాల్పడడం వల్లే జగన్ ఆస్తులు అమాం తం పెరిగిపోయాయి. ఏడీఆర్ తాజా రిపోర్ట్ ప్రకారం జగన్ సహా వివిధ వైసీపీ కీలక నేతల ఆస్తులు ఉన్నట్టుండి 600 శాతం మేర పెరిగాయి. అవినీతి కారణంగానే ఆస్తులు అమాంతం పెరిగి పోయాయి. జగన్, వైసీపీ నేతలు నియో రిచ్ క్లబ్ నుంచి వరల్డ్ సూపర్ రిచ్ క్లబ్‌లో చేరుతున్నారు. ఐదేళ్ల కాలంలో పోగేసిన అవినీతి సంపదతోనే జగన్ సహా వివిధ కీలక నేతల ఆస్తులు 600 శాతం మేర పెగిగాయి. బడుగులను అణగదొక్కుతూ.. ప్రజాస్వా మ్యాన్ని కలుషితం చేస్తున్నారు. జగతి పబ్లికేషన్స్, భారతీ సిమెంట్స్ వంటివి జగన్ అవినీతి పుత్రికలేనని వ్యాఖ్యానించారు.



# త్వరితగతిన పంచాయతీరాజ్ పనులు

- బకాయిల చెల్లింపు జరిగేలా చూడాలి
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం
- పురోగతిపై అధికారులతో సమీక్ష

విజయనగరం(చైతన్యరథం): విజయనగరం జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపడుతున్న పనుల పురోగతి, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తన సంబంధిత శాఖల అధికారులతో తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో జరు గుతున్న పనుల పురోగతిపై సమీక్షించిన ఆయన



త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు

ఆదే శాలు ఇచ్చారు. జరిగిన పనులకు బిల్లుల చెల్లింపు విషయంపై చర్చించిన ఆయన 31 మార్చి 2025 నాటికి అప్లోడ్ చేసిన బిల్లుల విషయంలో ఇంకా ఎంత మేరకు బిల్లులు బకాయిలు ఉన్నాయనే విషయంపై ఆరా తీసిన మంత్రి త్వరితగతిన ఈ బకాయిలన్నీ చెల్లింపు జరిగేలా చూడాలని అధికారులు ఆదేశిం చారు. ఈ సంవత్సరం జిల్లాకు శాంక్షన్ అయిన ఉపాధి హామీ పనుల్లో 100 శాతం మెటీరియల్ కాంపోనెంట్ పనులు సకా లంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. అదేవిధంగా గజపతినగరం విషయంలో పనుల పురోగతిపై చర్చించిన మంత్రి పనులు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీర్లు, జిల్లా డ్వామా పీడీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల 'అన్న'.. మన చంద్రన్న

## మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన కూటమి

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల సాధికారత అనేది కేవలం నినాదాలకు పరిమితం కాకుండా, వాస్తవిక చర్యల ద్వారా సాకారమవుతుంది. 2024 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి అనేక పథకాలను అమలు చేస్తోంది. గత జగన్ ప్రభుత్వం మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా చూసి, వారి సమస్యలను నిర్లక్ష్యం చేసిందనే విమర్శల నేపథ్యంలో, చంద్రబాబు ప్రభుత్వం మహిళలను కుటుంబ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలుగా మార్చడానికి దూరదృష్టి గల విధానాలను అనుసరిస్తోంది. ఇది మహిళల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.



**డ్వాక్రా మహిళల ఆర్థిక బలోపేతం: దేశంలోనే అగ్రస్థానం**

గత వైసీపీ ప్రభుత్వం డ్వాక్రా వ్యవస్థను నిర్వీర్యం చేసింది, కానీ కూటమి ప్రభుత్వం దానికి పూర్వవైభవం తీసుకువచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, రాష్ట్రవ్యాప్తంగా 1.13 కోట్ల మహిళలు బ్యాంకుల నుంచి రూ.46,590 కోట్ల రుణాలు పొందారు, ఇది దేశంలోనే అత్యధికం. రాష్ట్రంలో 89 లక్షల డ్వాక్రా సభ్యులు, 24 లక్షల మెప్మా సభ్యులు మొత్తం రూ.26,000 కోట్ల పొదుపు నిధులను సేకరించారు. సున్నా వడ్డీ రుణాల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు, త్వరలో రూ.10 లక్షలకు పెంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ.50,000 నుంచి రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, బీసీ, మైనారిటీ మహిళలకు పెట్టుబడి రాయితీ 35% నుంచి 45%కి పెంచారు.

ఇంకా, 93 వేల మహిళలను మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ రంగంలో యజమానులుగా మార్చారు, డెయిరీ, పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో వారికి అవకాశాలు కల్పించారు. ఉచిత కుట్టు మిషన్లు, శిక్షణలతో ఇంటివద్దే ఉపాధి అందిస్తున్నారు. సరస్ మేళాల ద్వారా హస్తకళలు, హ్యాండ్‌లూమ్స్, స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ లింకేజీ కల్పించి బ్రాండింగ్ చేస్తున్నారు. మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు, భూముల కొనుగోలుతో పాటు.. రైతు బజార్లు, జెనరిక్ షాపులు, ఇసుక ర్యాంపుల నిర్వహణలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

**సంక్షేమ పథకాలు: కుటుంబ బడ్జెట్‌లో ఆదా, స్వావలంబన**

కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమంలో ప్రత్యేక దృష్టి సారించింది. 'దీపం-2' పథకం ద్వారా పేద మహిళలకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు, ఇందు కోసం ఇప్పటివరకు రూ.1,704 కోట్లు ఖర్చు చేశారు. రాష్ట్రంలో 2.4 కోట్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి పథకం) అందుబాటులోకి వచ్చింది, ఇప్పటివరకు 6 కోట్ల మంది ప్రయాణించారు, రూ.224 కోట్ల మేర మహిళలకు ఆదా అయింది. రోజుకు సగటున 19-20 లక్షల మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

గతంలో 42 లక్షల మందికే పరిమితమైన 'అమ్మఒడి' పథకాన్ని 67 లక్షల తల్లులకు విస్తరించారు. అంగన్వాడీ, ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ అమలు చేసి, 5జీ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేస్తున్నారు (బడ్జెట్‌లో రూ.60 కోట్లు కేటాయించారు). ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18-59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1,500 అందించే దిశగా పనులు కొనసాగిస్తున్నారు. వీటితో పాటుగా మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు పెంచడానికి ఐటీ పాలసీ 4.0 ద్వారా చర్యలు తీసుకుంటున్నారు.

**మహిళల భద్రత: రక్షణే ప్రథమం**

గత జగన్ ప్రభుత్వంలో మహిళలపై నేరాలు విచ్చలవిడిగా పెరిగాయి (ఏపీలో నేరాల రేటు 96.2%, జాతీయ సగటు 66.4%). 2019-24లో 1,00,508 కేసులు నమోదయ్యాయి, 30,196 మహిళలు, చిన్నారులు అదృశ్యమయ్యారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం షీ టీమ్స్, శక్తి టీమ్స్, జెండర్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి మహిళల భద్రతను పటిష్టం చేసింది. 2025లో మహిళలపై నేరాలు తగ్గుతున్నాయి, ఉదాహరణకు విశాఖపట్నంలో 1,121 నుంచి 951కి తగ్గాయి. 17,576 బాలికలకు స్వీయరక్షణ శిక్షణ ఇచ్చారు, పోక్సో, మహిళా హత్య కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

**జగన్ పాలనలో నష్టం: వాస్తవాలు**

జగన్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా దోపిడీ చేసింది. మహిళలు దాచుకున్న రూ.10,000 కోట్ల పొదుపు నిధులను 'అభయహస్తం' పేరిట దారి మళ్లించారు. సున్నా వడ్డీ రుణాల హామీని రూ.10 లక్షల నుంచి రూ.3 లక్షలకు తగ్గించారు. ఉచిత ఇళ్ల పేరుతో మహిళల నుంచి రూ.10,000-30,000 వరకు బలవంతంగా వసూలు చేశారు. పెళ్లి కానుక, బాలికల సైకిళ్లు, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి పథకాలను రద్దు చేశారు. అంగన్వాడీల జీతాలను కేవలం రూ.1,000 మాత్రమే పెంచారు (గత టీడీపీ ప్రభుత్వంలో రూ.6,300 పెంచారు). మహిళలపై నేరాలు 28.8% పెరిగాయి, 'దిశ' పథకం ప్రచారానికే పరిమితమైంది. గ్యాస్ ధర రూ.300 నుంచి రూ.750కి పెరిగింది, ఉచిత సిలిండర్ హామీ లేదు.

గత వైసీపీ ప్రభుత్వానికి భిన్నంగా మహిళల సాధికారతకు పెద్దపీట వేసిన చంద్రబాబు ప్రభుత్వం, రాష్ట్రాన్ని మహిళా-కేంద్రీకృత అభివృద్ధి మార్గంలో నడిపిస్తోంది. జగన్ తన హయాంలో మహిళలను సంక్షేమం పేరుతో మోసం చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, సంక్షేమాన్ని ప్రచార ఆయుధంగా మాత్రమే ఉపయోగించారు. ఇలాంటి స్వార్థపరమైన రాజకీయాలు రాష్ట్రానికి శాపంగా మారాయి - జగన్ పాలన అనేది మహిళలను బలహీనపరిచిన, అవినీతి నిండిన ఒక దుర్మార్గమైన శకం మాత్రమే. అందుకే ఆంధ్రప్రదేశ్ మహిళలు నిజం తెలుసుకుని మోసపూరిత రాజకీయాలను తిరస్కరించి, నిజమైన అభివృద్ధిని ఎంచుకున్నారు.

- శాంతి జలసూత్రం

(అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్)

## సంస్కృతికి చిహ్నం సంక్రాంతి

●23 నుంచి జిల్లా స్థాయి నృత్యపోటీలు :వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ప్రవణ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా సంక్రాంతి పండుగ నిర్వహించుకుంటామని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. శనివారం దాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం సంక్రాంతి సంబరాలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ భావి తరాలకు ఇటువంటి పండుగలు దిక్సూచిగా నిలుస్తాయని.. సామాజిక ప్రగతికి తోడ్పాటునందిస్తాయన్నారు. ప్రపంచంలో బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సేవలు ప్రశంసనీయమన్నారు. బ్రహ్మకుమారిస్ బికె రామేశ్వరి మాట్లాడుతూ... శాంతి, సౌభాగ్యం, సంక్షేమ కుటుంబ సమేత కలయికల పండుగ సంక్రాంతి అన్నారు. పెద్దల పండుగ అని పిలుచుకునే ఈ పండుగ సందర్భంగా మన పూర్వీకులను గౌరవించడం ఆనవాయితీ గా వస్తుందన్నారు.. అలాగే భోగి సంక్రాంతి కనుమ పండుగలు విశిష్టతను తెలియజేశారు..జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నాయకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ... కళలను, సంస్కృతి సంప్రదాయలను నేటి తరంలో అవగాహన పెంచడానికి ఇటువంటి ఉత్సవాలు ఎంతో అవసరం అన్నారు. ఆధ్యాత్మిక చింతన మనలో క్రమశిక్షణను ఆత్మ స్థైర్యాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆర్.నాగరాజ్ పట్నాయక్, సిస్టర్ సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జర్నలిస్ట్ సోదరులకు ప్రత్యేకంగా తయారు చేసిన మిఠాయిలు పంపిణీ చేశారు.

**23 నుంచి జిల్లా స్థాయి డాన్స్ పోటీలు**

జనవరి 23వ తేదీ నుంచి రెండు రోజుల పాటు విశాఖ జిల్లా స్థాయి డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నామని రమేశ్వరి పేర్కున్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ సౌజన్యంతో సీతమ్మధారలో శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ఎదురుగా ఉన్న ఏ.పీ.ఎస్.ఈ.బి. కాలనీ సమావేశ మందిరం లో 23వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఈ పోటీలు శాస్త్రీయ, జానపద అంశాల్లో సోలో,డ్యూయెట్, ట్రియో (ముగ్గురు ) విభాగాల్లో జరుగుతాయన్నారు. 12 సంవత్సరాల లోపు వారిని జూనియర్స్ గాను, 13 ఏళ్ళు పైబడిన వారిని సీనియర్స్ గాను పోటీల్లో పరిగణించడం జరుగుతుందన్నారు. ప్రతి విభాగాల్లోనూ ప్రథమ,ద్వితీయ, తృతీయ, రెండు ప్రోత్సాహక బహుమతులను విజేతలకు అందించడం జరుగుతుందన్నారు. పాల్గొన్న ప్రతి నృత్య కళాకారులకు ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విశాఖ జిల్లాకు చెందిన నృత్య కళాకారులు ఈ నెల 25వతేదీ లోపు 8522990123 ఫోన్‌లో సంప్రదించి ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని జానకి తెలియజేశారు.

## మన్యం జిల్లాలో కొనసాగుతున్న ఏనుగుల బీభత్సం

● రాత్రి వేళల్లో అడవుల నుంచి బయటకు... పెద్దఎత్తున వాణిజ్య పంటలు ధ్వంసం... రక్షణ చర్యలు చేపట్టాలని రైతుల డిమాండ్



పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల బీభత్సం కొనసాగుతోంది. కొమరాడ మండలం కుమ్మరిగుంటలో సంచరిస్తూ, ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. పంట పొలాల్లోకి ప్రవేశించి వాణిజ్య పంటలను నాశనం చేస్తున్నాయి. ఏనుగుల గుంపు కారణంగా టమాటా, పామాయిల్, కూరగాయల పంటలు ధ్వంసమయ్యాయి. నెలల తరబడి కష్టపడి పండించిన పంటలు ఏనుగుల కారణంగా నేలపాలవుతున్నాయని రైతులు వాపోతున్నారు రైతులు. తక్షణమే ఏనుగుల గుంపును అటవీ ప్రాంతంలోకి తరలించాలని కోరుతున్నారు. రాత్రి వేళల్లో అడవుల నుంచి బయలుదేరుతున్న ఏనుగుల గుంపు, పొలాల్లోకి చొరబడి పంటలను నాశనం చేస్తున్నాయి. ఏనుగుల దెబ్బకు టమాటా తోటలు, ఆనపకాయ తీగలు, ఏళ్ల తరబడి శ్రమపడి పెంచిన పామాయిల్ మొక్కలు నేలమట్టమయ్యాయి. కొన్నిచోట్ల పంటలతో పాటు నీటి పైపులు, కంచెలు కూడా ధ్వంసమయ్యాయి. రాత్రి వేళ పొలాలకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పాటు ఏనుగుల దాడి భయంతో గ్రామస్తులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులు, అప్పులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ ఏనుగుల దాడులు మరింత కష్టాలను తెచ్చిపెట్టాయి. ఏనుగులు గ్రామాల్లోకి రాకుండా కంచెలు ఏర్పాటు చేయాలని, సోలార్ ఫెన్సింగ్, ట్రెంచ్‌ల నిర్మాణం చేయాలని, నష్టపరిహారం వెంటనే అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొన్నాళ్లుగా కొనసాగుతున్న ఏనుగుల దాడిలో ఇప్పటివరకు పదిమందికి పైగా చనిపోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. సుమారు పదేళ్ల క్రితం ఒడిశాలోని లఖేరి అటవీ ప్రాంతం నుంచి మన్యం జిల్లాకు వచ్చిన ఏనుగుల గుంపు అప్పటి నుండి ఇక్కడే సంచరిస్తున్నాయి. మొక్కజొన్నతో పాటు ఇతర ఆహార పంటలు అందుబాటులో ఉండడం, నాగావళిలో పుష్కలంగా నీరు ఉండడంతో అవి ఇక్కడే తిష్ట వేశాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని అటవీ శాఖను రైతులు వేడుకుంటున్నారు.

## ఏపీకి తప్పిన తుఫాను ముప్పు...
## తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం

నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. ఇది శుక్రవారం ఉదయంలోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం తొలుత అంచనా వేసింది. కానీ సముద్రంలో పరిస్థితులు అనుకూలించకపోవడంతో బలపడలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దీంతో ఏపీకి తుఫాను ముప్పు తప్పినట్లయింది. అయితే ఈ తీవ్ర వాయుగుండం వాయవ్య దిశగా కదులుతూ శ్రీలంకలో ట్రింకోమలి, జాఫ్నా మధ్యలో శనివారం మధ్యాహ్ననికి తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేస్తోంది. వాయుగుండం ప్రభావంతో రాబోయే రెండు రోజుల పాటు తమిళనాడు, కేరళలో భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని భారత వాతావరణశాఖ స్పష్టం చేసింది. తీవ్ర వాయుగుండం నేపథ్యంలో తూర్పు తీరంలోని అన్ని పోర్టులకు ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. శని, ఆదివారాల్లో శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో తేలికపాటి వర్షం కురవొచ్చని పేర్కొంది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపింది. మరోవైపు ఏపీలో చలి తీవ్రత పెరుగుతోంది. తీవ్రమైన పొగమంచు కమ్మేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీల స్థాయికి పడిపోయాయి. ఇక రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదవుతున్నాయి. పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మరింత తక్కువకు పడిపోయాయి. చలి తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. కాగా శుక్రవారం పాడేరులో 4.1 డిగ్రీల సెల్సియస్, పెదబయలులో 4.8 డిగ్రీలు, చింతపల్లిలో 5 డిగ్రీలు, కొయ్యూరులో 9.7, హుకుంపేటలో 6.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. తీవ్ర వాయుగుండం కారణంగా వర్షాలు పడనుండటంతో చలి తీవ్రత మరింత పెరగనుంది.

## రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మండలం చలవలస గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర చంద్రబాబు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాజముద్రలతో సర్వహక్కులతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అన్నదాతలకు అందిస్తోందని వెల్లడించారు. ఈ పుస్తకంలో రెండు స్కానర్లు ఉంటాయని వాటిలో ఒకటి కుటుంబ వివరాలను రెండోది భూమి వివరాలు పూర్తిగా నమోదయి ఉంటాయని తెలిపారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి జగన్ హయాంలో జరిగిన అరాచకాలను ఎండగట్టారు. జగన్ వీధిలోకి రావాలంటే శవాలు లేవాలని, చంద్రబాబు వస్తే జనం కావాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పష్టం చేశారు సొంత పార్టీ కార్యకర్తలను సైతం అంతమొందించే నీచ సంస్కృతి జగన్ దని అని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని సంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వం అటు సంక్షేమాన్ని ఇటు అభివృద్ధిని సమపాళ్లల్లో అందిస్తోందని పేర్కొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులు ప్రభుత్వ విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్రకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు తేజోవతి, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది



అనకాపల్లి (చైతన్యరథం): టీడీపీలో కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. టీడీపీ తరపున ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని 31 మంది కార్యకర్తలకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఫొటోలతో ఉన్న జ్ఞాపికను అందజేశారు. గత ప్రభుత్వ పాలనలో ప్రలోభాలకు లొంగకుండా.. టీడీపీ అధికారంలో రావడానికి కార్యకర్తలు ఎంతో శ్రమించారని తెలిపారు. సీఎం కార్యకర్తల కష్టాలను ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటారని వారు పేర్కొన్నారు.

## 33వ రోజు ప్రజల వద్దకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (చైతన్యరథం): గ్రామంలోని ప్రజలు పంటపొలాలకు వెళ్లేందుకు ఉన్నా డొంకరొడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. 33వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని పెదకూరపాడు మండలం కన్నెగండ్లలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. రాజ ముద్రతో రైతులకు కొత్తగా మంజూరైన పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే ముప్పిడి

తాళ్లపూడి (చైతన్యరథం): యువత క్రీడలపై దృష్టి సారించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని అన్నదేవరపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం టీడీపీ యువగళం ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. క్రీడాకారులతో ఎమ్మెల్యే సరదాగా కాసేపు వాలీబాల్ ఆడారు. సుమారు 20 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జీవీ ప్రసాద్, ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు రామచంద్రం, ఏఎంసీ చైర్మన్ శ్రీరామ్, టీడీపీ యువగళం నాయకులు పాల్గొన్నారు.



## ఆపదలో అండగా సీఎంఆర్ఎఫ్ : స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం (చైతన్యరథం): ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా ఉంటోందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన 24 మందికి రూ.13.30 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అయ్యన్న పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ కింద గడచిన 19 నెలల్లో 136 మందికి రూ.1.24 కోట్లు విలువైన చెక్కులు అందజేసినట్టు అయ్యన్న వివరించారు.



## స్టెప్పులేసిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

చింతలపూడి (చైతన్యరథం): చింతలపూడి నుంచి గ్రీన్ ఫీల్డు జాతీయ రహదారి మీదుగా గత శుక్రవారం ఉదయం జంగారెడ్డిగూడెం వెళ్లే సమయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సరదాగా రీల్ చేసి సోషల్ మీడియాలో హల్చల్ చేశారు. చింతలపూడి మండలం రేచర్ల సమీపంలో జాతీయ రహదారిని పరిశీలించి తన బృందంతో కలిసి కాసేపు స్టెప్పులేశారు. ఇన్స్టాగ్రామ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో వైరల్ అవుతోంది. త్వరలో ప్రారంభంకానున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరంగా ఉండటంతో ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తూ నృత్యం చేయాలనిపించినట్లు ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు.



## రూ.2 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ఏలూరు (చైతన్యరథం): కూటమి పాలనలో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, వైసీపీ పాలనలో గుంతల మయంగా మారిన రోడ్లను సైతం నాణ్యతతో తీర్చిదిద్దుతున్నామని ఏపీ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఏలూరులోని 34వ డివిజన్ గూడ్స్ షెడ్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, EUDA చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, డివిజన్ ఇన్‌ఛార్జ్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## చింతమనేని ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ



దెందులూరు (చైతన్యరథం): “మర్యాద పూర్వక కానుకగా తనకు వచ్చిన వేలాది శాలువాలతో చింతమనేని ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో “The Give back” కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. వరుసగా రెండవ ఏడాది సైతం సంరక్షణ కేంద్రాల్లోని చిన్నారులకు దుస్తులు కుట్టించి అందించారు. సేవా కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు దుస్తులతో పాటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి పాల్గొన్నారు. శనివారం దెందులూరు మండలం వేగవరంలోని బాలల సంరక్షణ కేంద్రంలో చిన్నారులకు గివ్ బ్యాక్ కార్యక్రమంలో భాగంగా నూతన వస్త్రాలతో పాటు స్వీట్లు అందజేశారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సతీమణి రాధారాణి, కుమార్తె చింతమనేని నవ్యశ్రీ సైతం స్వయంగా పాల్గొని ప్రభుత్వ, ప్రైవేటు సంరక్షణ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు, బాలికలకు శాలువాలతో తయారు చేయించిన దుస్తులు అందజేశారు. తనకు మర్యాదపూర్వకంగా వచ్చే శాలువాలతో బాలికలకు బట్టలు తయారు చేయించి ఇవ్వడం అభినందనీయమని, ప్రైవేటు సంరక్షణ కేంద్రాలను గుర్తించి ఐదు నెలల ముందుగానే బట్టలు కుట్టి అందించడం సంతోషంగా ఉందని పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. నియోజకవర్గంలో మెగా డీఎస్సీ శిక్షణ నిర్వహించి దాదాపు 500 మందికి మెగా డీఎస్సీలో ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించడంతోపాటు అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కాగా మిగిలిన వారికి సైతం నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తూ ప్రశంసలు అందుకున్న చింతమనేని ఛారిటబుల్ ట్రస్ట్, ఇటీవల నియోజకవర్గ పరిధిలో గత ఏడాది కాలంలో కుటుంబ సభ్యులను కోల్పోయి పండగకు దూరంగా ఉన్న కుటుంబాలకు పండగల నిమిత్తం పిండివంటలను తయారు చేయించి దాదాపు 4 వేల కుటుంబాలకు అందించడం జరిగింది.

## పేద వర్గాలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రూ.30 లక్షలతో ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా స్థలాన్ని పరిశీలించి రూ.12.60 కోట్లతో నిర్మితమవుతున్న కొత్త ఆసుపత్రి భవన ప్రాంతంలో జరుగుతున్న సుందరీకరణ పనులను, ఎస్సీ బర్రియల్ గ్రౌండ్ పనులను, కొత్తకోళ్లె చెరువు వద్ద, బ్రాడీపేట తూర్పు కాపుల కళ్యాణమండప పనులను మంత్రి పరిశీలించారు. ఆయా పనులపై అధికారులతో సమీక్ష చేసిన మంత్రి మాట్లాడుతూ... కోట్ల రూపాయల నిధులతో పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు నిలిచిపోవడమే కాకుండా టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు విధ్వంసమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి కొత్త ఊపిరి పోసిందన్నారు. వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపరిచామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యం అందేలా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామన్నారు.ఆయుర్వేద, అల్లోపతి వైద్య సేవలు రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పాలన కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా క్రికెట్ టోర్నమెంట్

- క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే చింతమనేని



గోపాలపురం (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం వేళ్ళ చింతలగూడెం గ్రామంలో ఎమ్మెల్యేల మెగా క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఆర్అండ్ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని... క్రీడాకారులను మరింత ఉత్సాహపరిచారు. ఈ టోర్నమెంట్లో 12 మంది ఎమ్మెల్యేలు వారి టీంలతో పాల్గొనడం జరిగింది. గెలిచిన టీంకు శనివారం సాయంత్రం బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... సంక్రాంతి అంటే పల్లె పండుగ అని, పండగ సందర్భంగా ఇటువంటి క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్య పరంగా మేలు జరుగుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భీమడోలులో సంక్రాంతి సంబరాలు



భీమడోలు(చైతన్యరథం): భీమడోలులోని మాధురి కళాశాలలో జరిగిన సంక్రాంతి సంబరాలలో ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, మన ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, బీజేపీ ఇన్‌ఛార్జ్ శరణాల మాలతీరాణి తదితరులు కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో పాల్గొని, భోగిమంట వేసి, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హరిదాసు కీర్తనలు ఆలకించి, గంగిరెద్దు విన్యాసాలను తిలకించారు. సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించిన మధురీ కాలేజ్ చైర్మన్ ప్రేమ్ కుమార్‌ను అభినందించారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): గన్నవరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహ ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నిర్మాణ పనులను గన్నవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విగ్రహాన్ని క్రేన్ సహాయంతో పీఠంపై అమర్చుతున్న ప్రక్రియను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... ఎన్టీఆర్ విగ్రహం గన్నవరం నడిబొడ్డున ఒక విశిష్ట గుర్తింపుగా నిలిచేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విగ్రహం చుట్టూ జరుగుతున్న ఇతర నిర్మాణ పనులను, నాణ్యతను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రారంభోత్సవానికి సమయం దగ్గరపడుతున్నందున, ఎక్కడా జాప్యం లేకుండా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా విగ్రహాన్ని ఆవిష్కరణకు సిద్ధం చేయాలని, ఫినిషింగ్ పనుల్లో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ విగ్రహం గన్నవరం నియోజకవర్గానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసీమోహన్, గన్నవరం టౌన్ టీడీపీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, రాష్ట్ర టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, పాలడుగు నాని, బుస్సే నాగప్రసాద్, కాసర్నేని రంగబాబు, తంగిరాల శ్రీనివాసరావు, జాస్తి మురళీకృష్ణ, సూరిబోయిన రాంబాబు, మోర్ల రాంబాబు, మద్దినేని వెంకటేశ్వరరావు, ఏఈ దాసు తదితరులు పాల్గొన్నారు.

# హజరత్ కాలే మస్తాన్ వలి బాబా ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**●బాబాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు**



గుంటూరు (చైతన్యరథం): నగరంలో వైభవంగా నిర్వహిస్తున్న హజరత్ కాలే మస్తాన్ వలి బాబా ఉరుసు ఉత్సవాల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబా దర్గా వద్ద చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, గుంటూరు నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, శాంతి సౌభ్రాతృత్వాలు వర్ధిల్లాలని బాబాను ప్రార్థించారు. ఉరుసు ఉత్సవాలు మతాలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకునే సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు సమాజంలో సామరస్యం, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు, ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూజివీడులో సంక్రాంతి సంబరాలు



నూజివీడు (చైతన్యరథం): మీర్జాపురం గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో రాష్ట్ర మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. నియోజకవర్గం, నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆవుల అందాల పోటీలు, గేదెల పాల ఉత్పత్తి, అందాల పోటీలు మరియు కబడ్డీ పోటీలను రాష్ట్ర మంత్రి ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ యాదవ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి పశువులను పరిశీలించి, కబడ్డీ ఆటలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామీణ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే ఇలాంటి ఆటలు, పోటీలు కొనసాగించాలన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజ్‌లను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ యాదవ్‌తో కలిసి అందజేశారు.

# కిడ్నీవ్యాధి రహిత తిరువూరు లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ

**◆ ఎంపీ కేశినేని శివనాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు కిట్ల పంపిణీ**



తిరువూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిని శాశ్వతంగా నివారించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, జనవరి మాసాంతం నాటికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకురానున్నామని, వ్యాధిగ్రస్తులను గుర్తించి నెఫ్రాలజిస్టు సేవల ద్వారా మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు పౌష్టికాహారపు కిట్లను పంపిణీ చేస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. అలాగే కిడ్నీ రహిత తిరువూరు లక్ష్యంగా సమగ్ర కార్యాచరణతో జిల్లా అధికారులతో కలిసి ముందుసాగుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశాతో కలిసి స్పష్టం చేశారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులు, డయాలసిస్ పేషంట్లకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఏ కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్.. జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, తిరువూరు ఆర్డీవో మాధురితో కలిసి ప్రారంభించారు. తిరువూరు నియోజకవర్గంలో దాదాపు 647 మంది కిడ్నీ బాధితులకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు. నెల రోజులకు సరిపోయే విధంగా 60 మరమరాల ఉండలు, 30 నువ్వుల ఉండలు, అటుకులు, జొన్నపిండి వంటి ఇతర పౌష్టికాహారంతో కిట్స్ పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, కృష్ణా జలాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని.. జనవరి మాసాంతానికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కృష్ణా జలాల సరఫరాకు సంబంధించి కొండపల్లి రైల్వేగేటు వద్ద ఏర్పడిన లీకేజ్ సమస్య, ఇతర ప్రాంతాల్లో మరమ్మత్తుల పనులకు రూ. 350 కోట్లు అదనపు నిధులతో పనులు శరవేగంతో జరుగుతున్నాయని.. పనులను పూర్తిచేసి జనవరి చివరినాటికి ప్రతింటికీ కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తిరువూరు నియోజకవర్గ ప్రజల చిరకాల సమస్య అయిన గంపలగూడెం మండలం, కట్టలేరుపై వంతెన నిర్మాణం పనులను ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని...

ఇందుకు సంబంధించిన డీపీఆర్‌లు పూర్తయ్యాయన్నారు. సాగర జలాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గతంలో తమ ప్రభుత్వం చింతలపూడి పిట్టవానిపాలెం ఎత్తిపోతల పథకాలను శ్రీకారంచుట్టడం జరిగిందని.. గత ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. తిరిగి మళ్లీ పనులు పూర్తిచేసి సాగర జలాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పేద కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా కేశినేని ఫౌండేషన్ పనిచేస్తోందని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 647 మంది కిడ్నీ బాధితులకు ప్రతి నెల 7వ తేదీలోపు ఆరు నెలల పాటు పౌష్టికాహారం అందజేస్తామని స్పష్టం చేశారు. మండలాల వారీగా కిడ్నీ బాధితుల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు వెంటనే స్పందించే వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కిడ్నీ బాధితులు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకుంటూ ...చెడు అలవాట్లకు దూరంగా వుండాలని సూచించారు. తిరువూరు నియోజకవర్గంలో ఆర్అండ్‌బీ నిధులతో సుమారు రూ.32 కోట్ల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. ఆర్అండ్‌బీ, జెడ్పీ, పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్లను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. తిరువూరు నుంచి వెళ్లే నేషనల్ హైవేపై డివైడర్, సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు అనుమతులు లభించాయని, రామచంద్రపురం నేషనల్ హైవేలో తక్షణ రిపేర్లు చేపట్టి త్వరలో కొత్త రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విస్సన్నపేట-లక్ష్మీపురం నేషనల్ హైవేకు శాశ్వత రోడ్డు మంజూరైందని, పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. తిరువూరు పట్టణానికి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.140 కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇబ్రహీంపట్నం నుంచి నీటి వనరులపై సమగ్ర అధ్యయనం కొనసాగుతోందని ఎంపీ వివరించారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో యానిమల్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో తిరువూరులో కూడా ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# నీరు, నాగరికతలది అవినాభవ సంబంధం : ప్రత్తిపాటి

**◆ప్రపంచంలోని చాలా దేశాలు నదుల చెంతనే ఉన్నాయి**

**◆జగన్, వైసీపీ నేతల కంటే పరమానందయ్య శిష్యుల వందరెట్లు నయం**

**◆11 షాక్ ట్రీట్ మెంట్ తో వారి మెదళ్లు మొద్దుబారినట్టున్నాయి**



చిలకలూరిపేట (చైతన్యరథం): “భూసేకరణ ముసుగులో అమరావతిపై జగన్, వైసీపీ దుష్ప్రచారం.. ఆ పార్టీ నిలకడలేమికి, అస్థిత్వం, అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. దేశంలో ఒక సిద్ధాంతం, నీతినియమం లేని పార్టీ వైసీపీ ఒక్కటే. ప్రజాక్షేమం కోరే పార్టీలు ఎల్లప్పుడూ నిబద్ధతతో కూడిన నియమావళి, క్రమశిక్షణతో కూడిన భావజాలం.. ప్రజాహితంతో నిండిన సిద్ధాంతాల ప్రాతిపదికనే రాజకీయాలు చేస్తుంటాయి. అందుకు విరుద్ధంగా జగన్ పార్టీ వ్యవహరిస్తోంది. గాలివాటుగా ఎప్పటికప్పుడు, అవసరాలకు అనుగుణంగా రంగులు, వేషాలు మారుస్తూ, ప్రజ భావోద్వేగాలతో ఆటలాడుతున్న పార్టీ వైసీపీ. ఐదేళ్ల పాలనలో ప్రజారాజధానిని ప్రపంచపటంలో లేకుండా ప్రయత్నించిన, భూములిచ్చిన రైతులు, మహిళలపై దారుణంగా దమనకాండకు పాల్పడిన జగన్, వైసీపీప్రభుత్వం నేడు రైతుల ఊసెత్తడం.. ముమ్మాటికీ కుట్ర రాజకీయమే. నీటికి, నాగరితకు అవినాభవ సంబంధం ఉంటుందనే కనీస స్పృహ లేని వారు రాష్ట్రంలో రాజకీయ నాయకులుగా చలామణి కావడం నిజంగా సిగ్గుపడాల్సిన అంశం. జగన్..వైసీపీనేతల కంటే శాపగ్రస్తులైన పరమానందయ్య శిష్యులు వందరెట్లు నయం. ప్రజలిచ్చిన 11 నెంబర్ షాక్ ట్రీట్ మెంట్‌తో వారి మెదళ్లు మొద్దుబారిపోయినట్టున్నాయి. నీటి వనరులు పుష్కల లభ్యతతో అభివృద్ధి వేగం పుంజుకుంటుందనే కనీస ఆలోచన లేకుండా జగన్ అమరావతిపై చేస్తున్న దుష్ప్రచారం ఆయన అజ్ఞానానికి, అథోగతి ఆలోచనలకు నిదర్శనం.

**ప్రపంచంలోని పలుదేశాలు.. దేశంలోని పలు రాష్ట్రాల రాజధానులన్నీ నదుల పక్కనే ఉన్నాయి**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని రాజధానులు నదుల చెంతనే ఉన్నాయి. అమెరికా (వాషింగ్టన్ : పొటోమాక్ నది) ఫ్రాన్స్ (పారిస్ : సైన్ నది), ఇండోనేషియా, ఆస్ట్రేలియా (కాన్ బెరా : మోలోంగ్ నది), ఇటలీ (రోమ్ : టైబర్ నది), యూకే (లండన్ : థేమ్స్ నది) వంటి ప్రధాన దేశాల రాజధానులన్నీ నదుల పక్కనే ఉండటం గమనించాల్సిన విషయం. అలానే భారత్ లో దేశ రాజధాని ఢిల్లీ సహా, శ్రీ నగర్, లక్నో, పాట్నా, భోపాల్, జైపూర్, గాంధీనగర్, ముంబై, తిరువనంతపురం వంటి ప్రధాన నగరాలన్నీ నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఏర్పడ్డాయి. జగన్ వారానికి 4 రోజులు విశ్రాంతి తీసుకునే బెంగుళూరు కూడా కావేరీ పరీవాహక ప్రాంతమైన వృషభావతి నదీ చెంతనే ఉందనే విషయం ఆయనకు తెలియకపోవచ్చు. తానే జ్ఞాని, అపర మేధావినని నిస్సిగ్గుగా, సమర్థించుకుంటూ తన బుద్ధి, బుర్రలేని చేష్టలు, మాటలు ప్రజలూ చూడటం ఆయన అవివేకానికి, ఆత్మన్యూనతాభావానికి పరాకాష్ట.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నెల్లూరును అభివృద్ధి పథంలో నడిపిస్తా

## పురపాలక మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరును అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. ఈ సందర్భంగా 42వ డివిజన్ కోటమిట్టలోని అమీన్ నగర్ పార్క్, 46వ డివిజన్ పణతుల వారి వీధిలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంటును ఘనంగా ప్రారంభించారు.. డివిజన్ కు విచ్చేసిన మంత్రి నారాయణ కు స్థానిక టిడిపి నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు..అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు. గత ప్రభుత్వ నిర్వాకంతో పార్కులు ,మంచినీటి పథకాలు నిర్వీర్యం అయ్యాయని..స్థానికుల కోరిక మేరకు అమీన్ నగర్ పార్కును ఆధునీకరించి ప్రారంభించమన్నారు. పిల్లల సంతోషం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని..47 పార్కుల్లో 40 పార్క్‌లను ప్రారంభించామన్నారు. మరో ఏడు పార్కులను నెలాఖరు కల్లా పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రాంతానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయాలని సంకల్పించామని..అజీజ్ ,ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో మాట్లాడి స్కూల్‌కి శంకుస్థాపన కూడా చేసామన్నారు.. డిజైన్‌లను తన కూతురు షరణి సిద్ధం చేసిందన్నారు. 20 కోట్ల సీఎస్‌అర్ నిధులతో స్కూల్ నిర్మాణానికి రాజ్యసభసభ్యులు సీఎం రమేష్ ముందుకొచ్చారన్నారు. సిటీ లోని 14 స్కూళ్లనువీఆర్స్ తరహాలో సిద్ధం చేసేందుకు దాతలు ముందుకొచ్చారన్నారు. వాళ్లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఓపిక పడితే అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. నెల్లూరును ముంపు ముప్పు నుంచి తప్పించేందుకు ప్రణాళికతో ముందుకెళుతున్నామన్నారు.. ఆధునీకరణ పనులకు కాలువల ఆక్రమణదారులు సహకరించాలని..నెల్లూరు ను దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. గతప్రభుత్వం మంచినీటి పథకాలను నిర్వీర్యం చేసిందని, కార్పొరేషన్ పరిధిలో రోజుకి ఆరులక్షల లీటర్ల మినరల్ వాటర్ సరఫరా చేసేందుకు ఎన్టీఆర్ సుజల సురక్ష పథకాన్ని 2014 లో ప్రారంభించామమన్నారు.రెండున్నర కోటితో పనులు కూడా చేసామని..మా పై కోపంతో ఆ పథకాన్ని గత పాలకులు అటకెక్కించారన్నారు.. తిరిగి వాటర్ ప్లాంట్ల పనులు ప్రారంభించామని..నాలుగున్నరకోటి సీఎస్ఆర్ ఫండ్స్ ఇచ్చేందుకు అదానీ గ్రూప్ ముందుకొచ్చిందన్నారు..సగం నిధులు కూడా ఇచ్చేసారని..3 మదర్ ప్లాంట్ ల పరిధిలో 60 మినీ ప్లాంట్స్ ప్రారంభించామన్నారు..30 వాటర్ ప్లాంట్లను ఇప్పటికే పూర్తి చేసామనన్నారు..రెండు నెలల్లో మరో 30 ప్లాంట్లు పూర్తి చేస్తామన్నారు..రెండు రూపాయలకే 20 లీటర్ల మంచినీటిని అందిస్తామన్నారు.. సిటీ లో రోజుకి 3 లక్షల లీటర్ల మినరల్ వాటర్ సరఫరా చేయటమే లక్ష్యంమన్నారు..ప్రతీ ఇంటికీ మంచినీటి కొళాయి కనెక్షన్ ఇస్తామన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపక అనురాధ, 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, అధ్యక్షుడు ఖలీల్,క్లస్టర్ ఇంచార్జ్ జాఫర్ షరీఫ్, కో క్లస్టర్ మైనుద్దీన్, ప్రధాన కార్యదర్శి కాలేషా, స్థానిక టీడీపీ నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంతో చేశాం.. ఇంకా చేస్తాం!

## పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే కావ్య వెల్లడి

కావలి, (చైతన్యరథం): బోగోలు మండలం సిద్ధనపాలెం గ్రామంలో రైతులకు రాజముద్రతో పొలం పట్టా పాస్ పుస్తకాలు అధికారులు నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పంపిణీ చేశారు. గత వైసీపీ పాలనలో రైతులు ఎదుర్కొన్న పట్టా పాస్ పుస్తకాల సమస్యలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం నెల్లూరు జిల్లాలో 18 కోట్ల రూపాయల వ్యయంతో సమస్య పరిష్కారం చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. సిద్ధనపాలెం గ్రామస్తుల అభ్యర్థన మేరకు సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.త్వరలో నూతన సిమెంట్ రోడ్లు. ఇప్పటికే గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారం జరిగిందన్నారు. కార్యక్రమంలో, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతే రాజు కావాలన్నదే ఎన్డీఏ లక్ష్యం

మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని భూపతిపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రజలను నిలువునా దగా చేశారని త్వరలో వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తిచేసి ఈ ప్రాంత రైతులు కళ్ళలో ఆనందం చూస్తామని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఈ ప్రాంతానికి దూరం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టిన చరిత్ర వైసిపి పార్టీని అన్నారు. రైతులు పండించిన మిర్చిని నేరుగా అమ్ముకోవద్దని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మిషన్లో ద్వారా మిర్చిని మిర్చి పౌడర్ గా మార్చి అమ్మితే అధిక లాభాలు ఉంటాయని సూచించారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై జగన్‌రెడ్డి దిగజారుడు రాజకీయం

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితోనే క్యూ కడుతున్న పెట్టుబడిదారులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి, (చైతన్యరథం): రాష్ట్రంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడుల ప్రవాహాన్ని చూసి జగన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని అందుకే రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడిదారులపై విషం కక్కుతున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన దేశంలోనే అత్యుత్తమ 25 ప్రగతిశీల పాలసీలతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా సీఎంఈఐ విడుదల చేసిన నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ సింహభాగం దక్కించుకొని నెంబర్ వన్ స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలవడం ఈ ప్రభుత్వ విజయానికి నిదర్శనం. ఉత్తరాంధ్ర ఐటి, ఏఐ టెక్నాలజీ హబ్గా, రాయలసీమ సోలార్, రెన్యూవబుల్, డ్రోన్ ఎనర్జీ కేంద్రంగా, కోస్తాంధ్ర ఆక్వా, పెట్రోకెమికల్, క్వాంటం రంగాల కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతుంటే.. ఈ ప్రగతిని అడ్డుకునేందుకు జగన్ కుట్రలు చేస్తున్నాడు. గత వైసీపీ విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిన అశోక్ లేలాండ్, రెన్యూ విక్రమ్ వంటి ప్రధాన పరిశ్రమలు నేడు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో తిరిగి వచ్చి ఉత్పత్తి ప్రారంభించాయని ఆయన తెలిపారు. ఒకప్పుడు “దేశంలో ఎక్కడైనా పెట్టుబడులు పెడతాం గాని ఏపీలో కాదు” అన్న పారిశ్రామికవేత్తలే, నేడు ఏపీలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చూసి రాష్ట్రానికి క్యూ కడుతున్నారని ఆయన తెలిపారు ఎక్కడా ప్రభుత్వ వేధింపులు లేవు, అనుమతుల ఆలస్యం లేదని. అతి తక్కువ సమయంలో అనుమతులు ఇస్తున్న ప్రభుత్వం ఉందని పారిశ్రామికవేత్తలే హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు ఇదే నేడు ఏపీలో అమలవుతున్న నిజమైన గవర్నెన్స్, దీన్ని చెరిపేందుకు తాడేపల్లి ప్యాలెస్ విశ్వప్రయత్నాలు చేస్తుందని ఆయన విమర్శించారు... కంపెనీలపై జగన్ అవాస్తవాలు – నిజాలులి రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉద్యోగాలు కల్పించడం జగన్ కు ఇష్టం లేదని. అందుకే రాష్ట్రానికి వస్తున్న కంపెనీలను అడ్డుకునేందుకు అవాస్తవాలు విష ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు వేలాది ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చే రహేజా, కపిల్ గ్రూప్, సత్యా ఏఎన్ ఎస్ఆర్ వంటి సంస్థలపై దుష్ట చారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉద్యోగులు కల్పించే కంపెనీలకు భూములు ఇవ్వడం రాయితీలు కల్పించడం తప్పు కాదని హైకోర్టు స్పష్టంగా చెప్పినా జగన్ తన తీరు మార్చుకోవడం లేదన్నారు పెట్టుబడులు పెట్టేందుకు ఏ కంపెనీ ముందుకు వచ్చిన “ఇవి రియల్ ఎస్టేట్ కంపెనీలు” అంటూ బురద జల్లడం జగన్ కు అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు.


వాస్తవాలు ఇవీ ... రహేజా గ్రూప్ విశాఖలో 2.712 కోట్లతో ఐటీ పార్కు నిర్మాణం. పదివేల ఉద్యోగాలు కల్పన. ఏఎన్ఎస్ఆర్ 1000 కోట్లతో గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ నిర్మాణం. పదివేల ఉద్యోగుల కల్పన. కపిల్ గ్రూప్ 1250 కోట్లతో దేశంలోనే అత్యుత్తమ వరల్డ్ క్లాస్ ట్రేడ్ సెంటర్ నిర్మాణం. 15 వేల ఉద్యోగాలు కల్పన. సత్యా గ్రూప్ – 1.500 కోట్లతో వాంటేజ్ వైజాగ్ క్యాంపస్. 25వేల ఉద్యోగాలు కల్పన. (హైదరాబాదు లోని మైండ్ స్పేస్ ఐటి పార్కు నిర్మాణం ) ఉత్తరాంధ్రకు భవిష్యత్తులో పెద్ద టెక్ అండ్ బిజినెస్ హబ్ గా మార్చే ఈ సంస్థలకు తక్కువ రేట్లకే భూమి కేటాయిస్తే తప్పేంటి అని ఆయన ప్రశ్నించారు. గతంలో టిసిఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటి దిగ్గజాలకు ఎకరా 99 పైసలు చొప్పున భూములు కేటాయించినప్పుడు దుష్ప్రచారం చేసి చివరకు కోర్టులో మొట్టికాయలు తిన్నది ఎవరు? పెట్టుబడులను ఆకర్షించేందుకు తక్కువ ధరకే భూములు కేటాయించడం తప్పు కాదని, ఇది వ్యాపార లాభం కోసం కాదని. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే సద్దుదేశంతో తీసుకున్న విధానమని హైకోర్టు స్పష్టంగా చేసినా జగన్ తన తీరు మార్చుకోవటం లేదని ఆయన విమర్శించారు. నీ తండ్రి పై సినిమాలు తీసిన డైరెక్టర్లకు ఉచితంగా భూములు ఇచ్చిన నువ్వు. నువ్వే సీఎం అవ్వాలని పూజలు చేసిన వారికి విలువైన భూములు కేటాయించిన నువ్వు, నేడు యువతకు వేల ఉద్యోగాలు ఇచ్చే సంస్థలకు భూ కేటాయింపుల పై నీతులు చెప్పటం విడ్డూరం కాదా? అని ఆయన విమర్శించారు వీటికి సమాధానం చెప్పాలని జగన్‌ను డిమాండ్ చేశారు.

2019– 2024 మధ్యకాలంలో రాష్ట్రంలో కేవలం 18 కంపెనీలే గ్రౌండ్ అయ్యాయి, వాటి ద్వారా వచ్చిన ఉద్యోగాలు కేవలం 9 వేలే అని ఆర్టీఐ బట్టబయలు చేసిందని ఇది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు 2014 –2019 మధ్య టిడిపి హయాంలో 237 ఎల్ అండ్ ఎం పరిశ్రమలు గ్రౌండ్ అయ్యాయి. వాటి ద్వారా 93,802 ఉద్యోగాలు కల్పించబడ్డాయని. 39. 213 ఎం ఎస్ఎం ఇ గ్రౌ యూనిట్లు గ్రౌండ్ అయ్యాయని. వాటి 4.19. 549 ద్వారా ఉద్యోగులు కల్పన జరిగిందని ఆయన తెలిపారు.

2019 జూలై 10న అసెంబ్లీ సాక్షిగా అప్పటి వైసీపీ మంత్రి మేకల మేకపాటి గౌతమ్ రెడ్డి చెప్పిన మాటలకు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని పాతర్లరమేష్ డిమాండ్ చేశారు.

# పేరూరు ప్రాజెక్టు పనులకు శ్రీకారం

## మెగా ప్రతినిధులతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం



రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా ఉన్న పేరూరు (అప్పర్ పెన్నార్) ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభం దిశగా అడుగులు పడుతున్నాయి. 2018సంలో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో భూసేకరణ చేసి ఈ పనులు ప్రారంభించారు. అయితే ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఎక్కడిపనులు అక్కడే ఆగిపోయాయి. పైగా భూమిల్చిన రైతులకు గత ప్రభుత్వం పరిహారం కూడా ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ పనులు తిరిగి ప్రారంభించే దిశగా అనేక ప్రయత్నాలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని పలు సార్లు కలిసి దీనిపై విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ పనులు ప్రారంభానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా ఇందుకు సంబంధించి శనివారం రోజు అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. హంద్రీనీవా ఎస్ఈ ఇతర అధికారులతోపాటు మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు (పేరూరు) వరకు 54కిలోమీటర్లు కాలువ త్రవ్వకంతో పాటు, 4లిఫ్ట్ లు, 112 స్ట్రక్చర్లు, సోమరవాండ్ల పల్లి ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఇతర పనుల గురించి చర్చించారు. రైతులకు చెల్లించాల్సిన పరిహారం గురించి చర్చించారు.ఇందులో ప్రస్తుతం రూ.8.2 కోట్లు రైతులకు చెల్లించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు వివరించారు. బెళుగుప్ప మండలంలో 5కిలోమీటర్లు కాలువ కోసం, కోనంపల్లి దగ్గర 15ఎకరాలు కాలువపల్లి దగ్గర 33ఎకరాలు భూమిని సేకరించాల్సి ఉందన్నారు. 50స్ట్రక్చర్లు పూర్తి కాగా, 62స్ట్రక్చర్లు నిర్మాణం చేయాల్సి ఉందని వివరించారు. 4పంప్ హౌస్ ల పనులు త్వరలో ప్రారంభిస్తామని వివరించారు. అలాగే 132/30కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం 8ఎకరాల పొలం సేకరించాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ నెలలోనే పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభించబోతున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఇది ఆలస్యమైందన్నారు. కనీసం రైతులకు భూసేకరణ డబ్బు కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు సీఎంచంద్రబాబు స్వయంగా హామీ ఇచ్చారని.. అందుకే ఈ పనులను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు చెప్పారు. 20 తేదీ తర్వాత పనులు ప్రారంభిస్తామన్నారు.

# రాప్తాడులో ప్రజా దర్బార్

రాప్తాడు, (చైతన్యరథం): ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం పలు చోట్ల ప్రజా దర్బార్ నిర్వహించారు. ఉదయం రామగిరి మండలంలోని వెంకటాపురం క్యాంప్ కార్యాలయం, రామినేపల్లితో పాటు అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను చెప్పుకున్నారు. వారితో ఓపిగ్గా మాట్లాడుతూ అధికారులను అక్కడికక్కడే ఆదేశించి కొన్ని సమస్యలు పరిష్కరించారు. రామినేపల్లి లో అంగన్వాడీ, కమ్యూనిటీ భవనాలు, కందుకూరు జంగాలపల్లి రోడ్డుతో పాటు కొంతమంది వారి గ్రామాల్లో రోడ్లు, భూ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగాల అంశం, పుల్లలరేవు లో దేవస్థానం వద్ద కమ్యూనిటీ భవనం నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిన్నింటిపై సానుకూలంగా స్పందిస్తూ.. త్వరలోనే వాటిని చేపడతామని హామీ ఇచ్చారు.



# ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల వెల్లువ

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగానే ఇఫ్కో కిసాన్ సెజ్ టాటా గ్రూప్ 6 వేల 675 కోట్లతో పవర్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వచ్చిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాలెం మండలం నాగాయగుంట పంచాయతీలో దాదాపు 70 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనందుకు విచ్చేసిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లో నాగాయ గుంటలో గ్రామంలో 30 లక్షల 50 వేల వ్యయంతో తాగునీటి వసతి కల్పించే పైప్ లైన్, మరో 15 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లతో పాటు జల్ జీవన్ మిషన్ ద్వారా మరో 9 లక్షలు, జడ్పీ నుంచి 5 లక్షలు గ్రామాభివృద్ధికి వెచ్చించామన్నారు. అలాగే 15 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు (ఉపాధి హామీ పథకం) సిమెంట్ రోడ్లకు కేటాయించామన్నారు. కొత్త కొండూరు పాలెంలో 15 లక్షలు సాగునీటి కొరకు బావి మంజూరు చేయించి రైతులకు సాగునీటి అవసరాలు తీర్చమన్నారు. నాగయ్యగుంట పంచాయతీ పరిధిలో సీఎంఆర్ఎఫ్ కింద 5 లక్షలు మంజూరు చేయించి అనారోగ్య బాధితులను ఆదుకున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తట్టెడు మట్టికి నోచుకుని నాగాయ గుంట పంచాయతీలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఇప్పటి వరకు దాదాపు 70 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామంటే అది కూటమి ప్రభుత్వ నిబద్ధతగా అభివర్ణించారు. పంచాయతీ భవన నిర్మాణానికి 32 లక్షల రూపాయల ప్రతిపాదనలతో మంజూరు కోసం జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరిగిందని నిధులు మంజూరయ్యాక పంచాయతీ భవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి సహకారంతో 8 కోట్లతో బుచ్చిరెడ్డిపాలెం రహదారి విస్తరణ చేపట్టనున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రస్తావించారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఇటీవలే 6 వేల 675 కోట్లతో టాటా పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. 200 ఎకరాలు కూడా కేటాయించిందన్నారు. టాటా పవర్ ప్లాంట్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా 1000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయన్నారు. అనంతరం 20 నెలల కూటమిపాలనలో అమలు చేసిన దీపం 2, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, మత్స్యకార సేవలో సంక్షేమ పథకాలు తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి అగ్రికల్చర్ బ్యాంక్ చైర్మన్ ఏటూరి శివరామకృష్ణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు బత్తల హరికృష్ణ, చేనేత సంఘ నాయకులు కేవీ శేషయ్య, స్థానిక టిడిపి నాయకుడు చెంచయ్య, చందు, నారాయణ, హజరతయ్య, జనసేన, బీజేపీ నాయకులు చప్పిడి శ్రీనివాసులు, చిలక మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో అదనపు తరగతి గదులను ప్రారంభించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్న కొండపి టీడీపీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు**






# ఓర్వలేకే వైసీపీ నీచ రాజకీయాలు : మంత్రి సవిత

రొద్దం, (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు తమ పార్టీ ఉనికి కోసమే చౌకబారు విమర్శలు చేస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం కల్లుకుంట క్రాస్ నుంచి పెద్దగువ్వల పల్లి గ్రామం వరకు రూ.75 లక్షల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డు, నల్లూరు గ్రామం నుంచి కల్లుకుంట గ్రామానికి వెళ్లే మార్గంలో పెన్నా నదిపై రూ.4 కోట్ల 40 లక్షల వ్యయంతో నిర్మించిన కాజ్‌వేనులి మంత్రి సవిత ప్రారంభించారు. మొత్తం లిరూ.5 కోట్ల 15 లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులనులి ప్రజలకు అంకితం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజ్‌వే ప్రారంభంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి సవితకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో ఈ గ్రామానికి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే భూమి పూజ చేసి, కేవలం 10 నెలల వ్యవధిలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వర్షాకాలంలో నల్లూరు గ్రామస్తులు కల్లుంటకు వెళ్లాలంటే ఎదుర్కొన్న ఇబ్బందులను తాను స్వయంగా చూశానని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇవ్వాలనే సంకల్పంతో వెంటనే అధికారులతో సమన్వయం చేసి పనులు చేపట్టినట్లు మంత్రి వివరించారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 73 పనులు, 6 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు పనులు పూర్తి చేశాము రొద్దం నుంచి కందుకూర్లపల్లి వరకు 1 కోటి 25 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మించామన్నారు. కందుకూర్లపల్లి నుంచి చిన్నకోడిపల్లి వరకు 1 కోటి 50 లక్షలు నిధులతో రోడ్డు నిర్మించామని, రొద్దంకు 50 లక్షల రూపాయలతో భవనం నిర్మించామని, పెదమంతురు పీహెచ్‌సీకి ఒక కోటి 94 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయన్నారు. కేజీవీబీ బిల్డింగ్‌కు 23 లక్షలు, ఎమ్మెస్ఎంఈ పార్క్ అభివృద్ధి కోసం 7 కోట్లు, మూడు నున్నర కోట్లతో దొడగట్ట సబ్‌స్టేషన్ కూడా పూర్తి చేశాము. దందేపల్లి నుంచి నల్లూరుకు 1 కోటి 20 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. మండల వ్యాప్తంగా గోకులం షెడ్లు, పశువులకు నీటితో పాటు మరెన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసామన్నారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో దశాబ్దాలుగా నిలిచిపోయిన రోడ్లను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే మరిన్ని రోడ్లకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేయనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత వైసీపీ నాయకులకు బహిరంగ సవాల్ విసిరారు. "వైసీపీ నాయకులకు దమ్ముంటే రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలి. అధికార పార్టీపై చేస్తున్న విమర్శలు వారి రాజకీయ ఉనికి కోసమే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో వలస పక్షుల్లా వచ్చి పోయే నాయకులను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు.అలాగే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని త్వరలోనే అర్హులందరికీ గృహాలు, పెన్షన్లు అందజేస్తామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రగతిశీల సమాజం వైపు అడుగులు పడాలి

## యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ పిలుపు



ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబాల్ యువతనుద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని వారికి సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని ఆజిత్ డోబాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బంది పెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. "ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను" అని ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి. ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ పటిమ, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.



## అయోధ్య రామమందిరంలో ఆగంతకుడి హల్‌చల్

### అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది

అయోధ్య రామ మందిరంలో వ్యక్తి అనుమానాస్పదంగా తిరగడం కలకలం రేపింది. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని కస్టడీలోకి తీసుకున్నారు. స్థానిక పోలీసులు విచారించగా, శ్రీనగర్‌కు చెందిన వ్యక్తిగా తేలింది. ఇతడితోపాటు ఆలయ సమీపంలోని పలువురు వ్యాపారస్థులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఆలయ భద్రత పైనా ఆయా విభాగాలు సమీక్షిస్తున్నట్లు సమాచారం.

## స్కేటింగ్ చేయగా... చిన్నారి అయోధ్య చేరగ..!

ఉత్తర్ ప్రదేశ్‌లో తీవ్రమైన చలిగాలులకు వణుకుతున్న జనం ఇల్లు కదలకుండా దుప్పట్ల నుంచి బయటకు రావడానికి జంకుతుండగా.. తొమ్మిదేళ్ల వంశికా యాదవ్ అనే చిన్నారి ఆరు రోజుల స్కేటింగ్ చేసి ఆయోధ్యకు చేరింది.

ఫిరోజాబాద్ జిల్లాలోని శికోహాబాద్ నుంచి జనవరి 3వ తేదీన బయలుదేరిన వంశిక ఆరు రోజుల్లో 450 కిలోమీటర్ల మేర స్కేటింగ్ చేస్తూ శుక్రవారం అయోధ్యకు చేరి శ్రీరాముడి దర్శనం చేసుకొంది. విశ్వాసం, పట్టుదలే తనను నడిపించాయంటున్న వంశిక హైవేతోపాటు పలు పట్టణ రహదారుల మీదుగా కూడా పయనించింది. తండ్రి శివశంకర్ యాదవ్ తోపాటు మరో సమీప బంధువు ఆమెను కారులో అనుసరించారు. దారి పొడవునా మైలురాళ్లపై ఉన్న దుమ్మును, ముళ్ల పొదలు.. శిథిలాలను శుభ్రం చేస్తూ అయోధ్య చేరుకొన్న వంశికకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం ట్రస్ట్ డాక్టర్ అనిల్ మిశ్ర స్వాగతం పలికి సత్కరించారు.




# మా వారసత్వ వినాశకులు మా వాళ్లే

## సొంత కుటుంబంపై లాలూ కుమార్తె విమర్శలు



ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య.. తన కుటుంబ సభ్యులపై మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. తమ వారసత్వాన్ని కొందరు నాశనం చేస్తున్నారని.. ఇందుకు బయట వ్యక్తులు అవసరం లేదన్నారు. కుటుంబ గౌరవాన్ని, ఉనికిని నిలబెట్టిన వారి మూలాలను చెరిపేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇది తననెంతో బాధకు గురిచేసిందన్నారు. "ఎంతో కృషితో సృష్టించిన గొప్ప వారసత్వాన్ని బయటి వ్యక్తులు నాశనం చేయాల్సిన అవసరం లేదు. ఇందుకు మా ప్రియమైన వాళ్లే చాలు, ముఖ్యంగా మా సొంత వ్యక్తులు సరిపోతారు." అని రోహిణి ఆచార్య పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆమె.. ఎవ్వరి పేరు మాత్రం ప్రస్తావించక పోవడం విశేషం. అజ్ఞానం అనే ముసుగు ఉన్నప్పుడు... అహంకారం తలకెక్కుతుందన్నారు. అప్పుడు వినాశక శక్తులు అప్రమత్తమై ఓ వ్యక్తి ఆలోచన, నిర్ణయాలను నియంత్రిస్తారంటూ వ్యాఖ్యానించారు. లాలూ తన కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను కుటుంబం నుంచి బహిష్కరించడంపై రోహిణి తీవ్ర ఆసంతృప్తితో ఉన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాజయం పాలైన తర్వాత కీలక వ్యాఖ్యలు చేసిన ఆమె.. రాజకీయాలతోపాటు కుటుంబంతోనూ సంబంధాలను తెంచుకుంటున్నట్లు ప్రకటించారు. ఆ సందర్భంగా తేజస్వీ యాదవ్ సన్నిహితులు, పార్టీ కీలక నేతల పేర్లను కూడా ప్రస్తావించిన విషయం తెలిసిందే.

### హిమాచల్ ప్రదేశ్‌లో


## ఘోర రోడ్డు ప్రమాదం: 14 మంది దుర్మరణం

హిమాచల్ ప్రదేశ్‌లోని సిరిమౌర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు బస్సు 500 అడుగుల లోతు లోయలో పడి 14 మంది మృత్యువాతపడ్డారు. మరో 32 మంది గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం శిమ్లా నుంచి కుప్వికి వెళ్తున్న బస్సు హరిపుర్ ధర్ వద్ద అదుపుతప్పి లోయలో పడింది. దీన్ని గుర్తించిన స్థానికులు బస్సులో ఉన్న క్షతగాత్రులను బయటకు తీశారు. అనంతరం అక్కడికి చేరుకున్న సహాయక సిబ్బంది గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ. ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ రూ. 2లక్షల పరిహారం ప్రకటించారు.



# ఎన్డీయే వేధింపుల పొదిలోకి సెన్సార్ బోర్డు

## నటుడు విజయ్‌కు మద్దతుగా సీఎం స్టాలిన్ విమర్శలు



సెన్సార్ బోర్డు ధ్రువీకరణ పత్రం ఇవ్వకపోవడంతో విజయ్ కథనాయకుడిగా నటించిన 'జన నాయగన్ సినిమా విడుదల వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విజయ్‌కు ముద్దతుగా నిలిచారు. భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తమ రాజకీయ లబ్ది కోసం సీబీఐ, ఈడీ, ఐటీ వంటి కేంద్ర సంస్థలను ఉపయోగించుకుంటోందన్నారు. తాజాగా ఈ జాబితాలో సెన్సార్ బోర్డు కూడా చేరిందని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సీబీఎఫ్సీని కూడా ఆయుధంగా ఉపయోగిస్తోందని.. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఈ విషయంలో తమిళనాడు కాంగ్రెస్ నేతలు సైతం విజయ్కు మద్దతుగా నిలిచారు. తమిళనాడుపై భాజపా తీసుకునే ఏ చర్యనైనా అన్ని పార్టీలు వ్యతిరేకించాలని లోక్‌సభ ఎంపీ జ్యోతిమణి పిలుపునిచ్చారు. కాగా జననాయగన్ సినిమాకు సెన్సార్ క్లియరెన్స్ జారీ చేయడంలో జాప్యం వెనక కేంద్ర ప్రభుత్వం ఉందనే ఆరోపణలను భాజపా తోసిపుచ్చింది. సెన్సార్ బోర్డు నియమ నిబంధనల ఆధారంగా బోర్డు సభ్యులు సినిమాల విషయంలో నిర్ణయం తీసుకుంటారని.. దీనిని రాజకీయ. దృష్టితో చూడాల్సిన అవసరం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ అన్నారు.

# గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకుంటాం

**- తేల్చి చెప్పిన ట్రంప్**

అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్‌ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకే మాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ అది సాధ్యం కాలేదు. కాబట్టే కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసు కోకపోతే ఆ పనిని చైనా, రష్యాలు చేస్తాయి. అందువల్లే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి కఠిన మార్గాలను ఎంచు కోవడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. అమెరికాకు గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా, రక్షణపరంగా కీలకమైంది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరం. దీనిపై మరింత లోతుగా చర్చలు జరపడానికి గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటీ అవుతారు' అని ట్రంప్ వైట్‌హౌస్‌లో మీడియా ముందు వ్యాఖ్యానించారు.





# వీసా ప్రీమియం ఫీజులు పెంచిన అమెరికా

**- మార్చి 1 నుంచి అమలు**




వాషింగ్టన్: హెచ్-1బీ, ఎల్-1 వంటి వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులను అమెరికా పెంచింది. వీసా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజు 2,805 డాలర్ల నుంచి 2,965 డాలర్లకు పెంచింది. మార్చి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి రానుంది. మిగతా వీసా కేటగిరీల ప్రాసెసింగ్ ఫీజుల్లోనూ మార్పులు చేసింది. ఈ మేరకు యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ఓ ప్రకటనను విడుదల చేసింది. జూన్ 2023 నుంచి జూన్ 2025 మధ్య ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ ఫీజు పెంచినట్లు వెల్లడించింది. వీసా దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేయడానికి ఈ అదనపు రుసుమును వసూలు చేస్తారు. హెచ్-1బీ, ఎల్-1,ఒ-1,పీ-1, టీఎన్ వీసాల (ఫారం-129) విషయంలో ప్రీమియం ఫీజు వి2,805 నుంచి వి2,965కు పెరగనుంది. ఎఫ్-1, జే-1 వంటి వీసాల (ఫారం 1-539) విషయంలో ఫీజును 1,965 నుంచి 2,075 డాలర్లకు పెంచింది. ఈ పెంపు ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు అందించడానికి ఉపయోగిస్తామని యూఎస్ సీఐఎస్ వెల్లడించింది. ఇతర దేశాలతో పాటు భారత్కు చెందిన విద్యార్థులు, వృత్తి నిపుణులపై ఈ ఫీజు ప్రభావం ఉంటుంది.

# నేను ఉన్నంత కాలం చైనా ఆ పని చేయదు

**- తైవాన్ ఆక్రమణపై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు**



వెనెజువెలాపై సైనిక దాడికి పాల్పడి ఆ దేశ అధ్యక్షుడిని అరెస్ట్ చేయించిన అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ చైనా విషయంలో ఆసక్తికరంగా స్పందించారు. చైనా కూడా చాలా కాలంగా తైవాన్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తోంది. తాజాగా వెనెజువెలాపై అమెరికా దాడి నేపథ్యంలో చైనా కూడా తైవాన్‌ను ఆక్రమించే ప్రయత్నం చేస్తుందేమోనని అనుమానాలు మొదలయ్యాయి. ఈ అనుమానాలపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. 'తైవాన్ విషయంలో చైనా అధ్యక్షుడు ఏం చేయబోతున్నారో నాకు అవగాహన లేదు. అది పూర్తిగా ఆయనకే తెలుసు. అయితే ఆయనకు ఒక విషయం మాత్రం గట్టిగా చెప్పాను. తైవాన్‌పై చర్యలకు పాల్పడితే నేను సంతోషించనని చెప్పాను. నాకు తెలిసినంత వరకు జిన్‌పింగ్ అలాంటి పనులు చేయరు. అమెరికాకు నేను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం తైవాన్‌పై చైనా దాడి చేయదని అనుకుంటున్నా. అమెరికాకు మరో అధ్యక్షుడు వచ్చాక తైవాన్ అంశంపై నిర్ణయం తీసుకుంటారేమో' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అలాగే అంతర్జాతీయ చట్టాలను తాను పట్టించుకోనని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. తన మనస్సాక్షి ప్రకారమే తాను నిర్ణయాలు తీసుకుంటానని చెప్పారు. అలాగే గ్రీన్‌లాండ్ కూడా తమ స్వాధీనంలోకి కచ్చితంగా రావాల్సిందేనని ట్రంప్ స్పష్టం చేశారు. కాగా, గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ నుంచి దూరం చేసేందుకు ఆ దేశ వాసులకు డబ్బులను ఎరగా వేసేందుకు అమెరికా ప్రభుత్వం సిద్ధమవుతోంది. డెన్మార్క్ నుంచి విడిపోయి అమెరికాతో కలిసే విధంగా ఒప్పించాలని ట్రంప్ భావిస్తున్నారు.

# గ్రోక్ చాట్‌బాట్‌పై తాత్కాలిక నిషేధం

కృత్రిమ మేధ టూల్స్‌లో రూపొందించే అసభ్యకర, అశ్లీల కంటెంట్ ఆన్‌లైన్‌లో విపరీతంగా పెరిగిపోతుండటంపై భారత్ సహా పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇండోనేసియా కీలక నిర్ణయం తీసుకుంది. గ్రోక్ చాట్‌బాట్ వినియోగంపై తాత్కాలిక నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చర్యలు తీసుకున్న తొలి దేశంగానూ నిలిచింది. డిజిటల్ వేదికలో వస్తోన్న అసభ్యకర కంటెంట్‌ను మానవ హక్కులు, గౌరవం, పౌరుల భద్రతా ఉల్లంఘనగా తమ ప్రభుత్వం చూస్తోందని ఇండోనేసియా మంత్రి మోత్యా హఫీద్ పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు సహా సమాజాన్ని ఇటువంటి కంటెంట్ నుంచి రక్షించేందుకే ఈ



చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచంలో ముస్లిం జనాభా అధికంగా ఉన్న ఇండోనేసియా ఆన్‌లైన్‌లో అసభ్యకర కంటెంట్ కట్టడికి కఠిన ఆంక్షలు అమలు చేస్తోంది. ఎక్స్‌లోని గ్రోక్ చాట్‌బాట్ అసభ్యకర కంటెంట్‌కు సంబంధించి భారత్ కూడా ఇటీవల తీవ్రంగా స్పం దించిన విషయం తెలిసిందే. అటువంటి కంటెంట్ను తక్షణమే తొలగించాలని ఎక్స్‌ను ఆదేశించడంతో పాటు తీసుకున్న చర్యలపైనా నివేదిక కోరింది. ఈ మేరకు ఎక్స్ నివేదిక అందించగా.. మరింత సమాచారం కావాలని భారత ప్రభుత్వం ఆదేశించింది. ఇదే సమ యంలో గ్రోక్ చాట్‌బాట్‌లో ఇమేజ్ జనరేషన్‌పై పరిమితి విధిస్తు న్నామని, కేవలం ప్రీమియమ్ సబ్‌స్క్రైబర్లకు మాత్రమే అందుబాటులో ఉండనున్నట్లు ఎక్స్ ప్రకటించింది.

# పుతిన్‌ను కూడా ఎత్తుకొచ్చేస్తారా..

**- డొనాల్డ్ ట్రంప్ సమాధానం ఏంటంటే..**

వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా సైన్యం బంధించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు తమ స్పందనలను ఇప్పటికే తెలియజేశాయి. అమెరికా ఆధిపత్యాన్ని కొన్ని దేశాలు ప్రశ్నించాయి. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కూడా అమెరికా బంధించబోతోందని కథనాలు వెల్లడయ్యాయి. తాజాగా మీడియా సమావేశంలో ట్రంప్‌నకు ఈ ప్రశ్న ఎదురైంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను బంధించేందుకు కూడా సైనిక చర్య చేపడ తారా అని ట్రంప్‌ను ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు ట్రంప్ ఆసక్తిక రంగా స్పందించారు. 'ఎన్నో ఏళ్లుగా నాకు పుతిన్‌తో మంచి స్నేహ బంధం ఉంది. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఆయన వైఖరితో విసిగిపోయాను. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల వందల



మంది చనిపోయారు. నేను చాలా యుద్ధాలు ఆపాను. కానీ, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం నా వల్ల కాలేదు. అయినప్పటికీ పుతిన్‌పై సైనిక చర్య చేపట్టను' అని ట్రంప్ పేర్కొన్నారు. వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అరెస్ట్ చేయడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమర్థించారు. ఆ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ అరెస్ట్ గురించి కూడా పరోక్షంగా స్పందించారు. 'నియంతలను ఇలా ఎదుర్కోవడం సాధ్యమైతే.. అలాంటి వారిని ఏం చేయాలో అమెరికాకు తెలుసు' అని కామెంట్ చేశారు. పుతిన్ విషయంలో కూడా అమెరికా ఇలాగే స్పందించాలని జెలెన్‌స్కీ సూచించారు.

# ఇరాన్‌లో ఇంటర్నెట్, ఫోన్ కట్..200 మందికి పైగా మృతి

ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనలు రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతున్నాయి. అవినీతి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో ఇరాన్ ప్రభుత్వంపై ప్రజలు ప్రారంభించిన శాంతియుత నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 200 మందికి పైగా మృతి చెందినట్టు ఇరాన్‌కు చెందిన ఓ డాక్టర్.. టైమ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఒక్క టెహ్రాన్ నగరంలోనే 200 మంది చనిపోయారని, దేశ వ్యాప్తంగా సంభవించిన మరణాలు చాలా ఎక్కువగా ఉండొచ్చని ఆ డాక్టర్ పేర్కొన్నారు. ఉత్తర టెహ్రాన్‌లోని ఓ పోలీస్ స్టేషన్ వెలుపల నిరసనకారులపై భద్రతా దళాలు మెషిన్‌గన్‌లతో కాల్పులు జరిపాయని, ఆ కాల్పుల్లో 38 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇరాన్ వ్యాప్తంగా ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్లను పూర్తిగా



నిలిపేశారని, అందువల్ల పూర్తి సమాచారం బయటకు రావడం లేదని ఆ డాక్టర్ అభిప్రాయపడ్డారు. కాగా, ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణమంటూ ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడిని సంతోషపరచడానికి ఇరాన్ ప్రజలు సొంత దేశాన్ని నాశనం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ట్రంప్ చేతులు ఇరాన్ రక్తంతో తడిచాయని విమర్శించారు. కాగా, ప్రవాసంలో తలదాచుకుంటున్న ఇరాన్ యువరాజు రెజా పహ్లావి డొనాల్డ్ ట్రంప్‌నకు ఓ విజ్ఞప్తి చేశారు. అమెరికా జోక్యం చేసుకుని ప్రభుత్వం చేస్తున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

# డబ్ల్యూపీఎల్‌లో గుజరాత్ బోణీ!

## యూపీ వారియర్స్‌పై 10 పరుగులతో విజయం

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో గుజరాత్ జెయింట్స్ బోణీ కొట్టింది. శనివారం ఉత్కంఠభరితంగా సాగిన పోరులో యూపీ వారియర్స్‌పై గుజరాత్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. నవీ ముంబయి వేదికగా గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో యూపీ వారియర్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసింది. యూపీ బ్యాటర్ ఫోయిబ్ లిట్చ్‌ఫీల్ (78) విజయం కోసం పోరాడిన ఫలితం లేకుండా పోయింది. అదే విధంగా మెక్ లానింగ్ (30), శోభన (27నాటౌట్), శ్వేతా షెరావత్ (25) కూడా విజయం కోసం తీవ్రంగా కృషి చేశారు. కీలక సమయంలో గుజరాత్ బౌలర్లు వికెట్లు తీసి తమ జట్టును గెలిపించారు. రేణుకా ఠాగూర్, జార్జియా వారెహేం, సోఫీ డివైన్ తలో రెండు వికెట్లు సాధించారు. గార్డనర్, రాజేశ్వరి గైక్వాడ్ చెరో వికెట్ తీశారు.

బ్యాటింగ్‌లో 10 బంతుల్లో 27 పరుగులు చేయటంతో పాటు 2



వికెట్లు తీసిన గుజరాత్ ప్లేయర్ జార్జియా వారెహేంకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

టాస్ ఓడిన గుజరాత్ మొదట బ్యాటింగ్ కు దిగింది. కెప్టెన్ ఆష్లీ గార్డనర్ (65) అర్ధ సెంచరీతో చెలరేగి ఆడింది. ఆమెకు తోడుగా అనుష్క శర్మ(44), సూఫీ డివైన్(38)లు రాణించడంతో గుజరాత్ బ్యాటింగ్‌లో ఓపెనర్ సూఫీ డివైన్ తొలి నుంచి యూపీ బౌలర్లపై విరుచుకుపడింది. మరో ఓపెనర్ బెత్ మూనీ కేవలం 13 పరుగుల చేసి ఔటైంది. 41 పరుగుల వద్ద తొలి వికెట్ పడినా.. అనుష శర్మతో కలిసి సూఫీ స్కోర్ బోర్డును పరుగెత్తించింది. డివైన్ 20 బంతుల్లో 38 పరుగులు చేసి.. శిఖా పాండే బౌలింగ్‌లో పెవిలియన్ చేరింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ ఆష్లీ గార్డనర్ విధ్వంసం సృష్టించింది. యూపీ బౌలర్లపై దాడిని తీవ్రతరం చేసింది. కేవలం 41 బంతుల్లోనే 65 పరుగులు చేసి.. గుజరాత్ భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. చివర్లో జార్జియా వేర్‌హామ్(27), భారతీ ఫుల్మాలి(14) ఫర్వాలేదనిపించారు. నిర్ణీత 20 ఓవర్లలో గుజరాత్ 4 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇక యూపీ బౌలర్లలో సూఫీ ఎక్లెస్టోన్ 2, డియాంద్రా డాటిన్ తలో వికెట్ తీసుకున్నారు.



## జెమీమాతో కలిసి పాడిన సన్నీ

టీమిండియా మహిళా స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్.. క్రికెట్ మాత్రమే కాదు చక్కగా గిటార్ ప్లే చేస్తూ పాటలు కూడా పాడుతుంటుంది. ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్–2025 సెమీస్‌లో బలమైన ఆస్ట్రేలియాను అద్భుతమైన సెంచరీతో చిత్తు చేసి జట్టుకు విజయాన్ని అందించింది జెమీమా. ఆ మ్యాచ్ అనంతరం భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ స్వయంగా స్పందించి.. జెమీమా ఒప్పుకుంటే తనతో కలిసి పాట పాడుతానంటూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వైరల్ అయ్యాయి. దానికి జెమీ కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. తాజాగా సునీల్ గవాస్కర్.. జెమీమా రోడ్రిగ్స్‌కు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఆమెతో కలిసి పాట పాడారు. ఈ మధుర ఘట్టం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**క్రికెట్ బ్యాట్ ఆకారంలో గిటార్..**

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మాత్రమే కాదు.. జెమీకి సన్నీ ఓ సూపర్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. క్రికెట్ బ్యాట్ ఆకారంలో ప్రత్యేకంగా తయారు చేసిన గిటార్‌ను ఆమెకు బహూకరించాడు. ఇందులో ప్రధాన ఆకర్షణగా నిలిచింది గవాస్కర్–జెమీమా సంగీత ద్వయం. బాలీవుడ్ క్లాసిక్ 'షోలే' చిత్రంలోని 'ఏ దోస్తీ..' పాటను ఇద్దరూ కలిసి ఆలపించారు. ఈ వీడియో అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. 'సునీల్ సర్ మాట నిలబెట్టుకున్నారు. ఇప్పటి వరకు చూసిన అత్యంత కూల్ 'బ్యాటర్‌తో నేను పాట పాడా. ఇది నిజంగా నాకు మరిచిపోలేని జ్ఞాపకం' అంటూ జెమీమా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది.

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు జెమీమా నాయకత్వం వహించనున్న విషయం తెలిసిందే. అటు క్రికెట్‌లోనూ, సంగీతంలోనూ తనదైన ముద్ర వేస్తున్న జెమీమా.. అభిమానుల మనసుల్లో మరోసారి ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.

### మలేసియా ఓపెన్..

## ముగిసిన సింధు పోరాటం

మలేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీ నుంచి భారత స్టార్ ప్లేయర్ పీవీ సింధు నిష్క్రమించింది. శనివారం జరిగిన సెమీస్‌లో సింధు పరాజయం పాలైంది. సెమీ ఫైనల్ మ్యాచులో చైనాకు చెందిన రెండో సీడ్ వాంగ్ జి యి చేతిలో సింధు 16–21, 15–21 వరుస గేమ్‌లు కోల్పోయి ఓటమి పాలైంది. ఈ టోర్నీలో ఇప్పటికే పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి జోడీ కూడా క్వార్టర్స్ దశలోనే ఓడిన సంగతి తెలిసిందే.

గాయం బారిన పడిన సుదీర్ఘ కాలం తర్వాత పీవీ సింధు ఈ టోర్నీలో పోటీ పడింది. ఆది నుంచి అజేయంగా నిలిచి సెమీస్ మెట్టుపై బోల్తా పడింది. క్వార్టర్ ఫైనల్ మ్యాచులో డేంజరేస్ ప్లేయర్ జపాన్‌కు చెందిన అకానె యమగుచిని ఓడించి సెమీస్‌లోకి అడుగుపెట్టింది. అనూహ్యంగా



సెమీస్‌లో ఓడి ఈ టోర్నీ నిష్క్రమించింది.

## సెలెక్టర్ల నిర్ణయాన్ని గౌరవిస్తా: గిల్

టీ 20 వరల్డ్‌కప్– 2026.. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. అయితే పొట్టిఫార్మాట్లో వరుసగా విఫలమవుతున్న శుభ్‌మన్ గిల్ వైస్‌కెప్టెన్సీతో పాటు, జట్టులో స్థానాన్నీ కోల్పోయాడు. అతడి స్థానంలో తిరిగి అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20 కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. జట్టులో చోటు దక్కకపోవడంపై గిల్ మొదటి సారి స్పందించాడు. సెలక్టర్ల నిర్ణయాన్ని గౌరవిస్తా అన్నాడు. నేను సెలక్టర్ల నిర్ణయాన్ని గౌరవిస్తాను. టీ20 వరల్డ్ కప్ నేపథ్యంలో టీమ్ ఇండియాకు ఆల్ ది బెస్ట్. నేను ఉండాల్సిన చోటే ఉన్నాను. అలాగే నా విధిలో ఉన్నదాన్ని ఎవరూ మార్చలేరు. దేశం కోసం శాయశక్తులా ప్రయత్నించేందుకు ప్రతి ఆటగాడు ఎదరుచూస్తాడు. సెలక్టర్లు వారి



నిర్ణయం వారు తీసుకున్నారని గిల్ అన్నాడు. సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి గురించి కూడా అతడు మాట్లాడాడు. ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ ఓపెనర్ రోహిత్ శర్మ, గ్రేటెస్ట్ వన్డే బ్యాటర్ విరాట్ భాయ్ జట్టులో ఉంటే.. కెప్టెన్ పని తేలికవుతుంది. కఠిన పరిస్థితుల్లో ఉన్నప్పుడు వీరిద్దరి సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగపడతాయి' అని గిల్ అన్నాడు. టీ20 వరల్డ్ కప్ 2026 కోసం ఎంపిక చేసిన జట్టే న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ ఆడనుంది.

అయితే ఆదివారం నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్‌కు మాత్రం గిల్ కెప్టెన్ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. అలాగే టీమ్ ఇండియా సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి .. తమ కెరీర్ చరమాంకంలో అద్భుతమైన ఫామ్లో ఉన్నారు. వారు వన్డే వరల్డ్ కప్ 2027లో పాల్గొనడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్ తో వన్డే సిరీస్లోనూ ఈ జోడి పరుగుల వరద పారించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## మార్స్ మీద ఆడమన్నా.. ఆడాల్సిందే!

టీ 20 వరల్డ్‌కప్‌లో భారత్‌లో జరిగే మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ అడుతుందా.. లేదా.. అనే విషయంలో ఇప్పటివరకు ఓ స్పష్టత రాలేదు. ముస్తాఫిజుర్ రెహమాన్ వివాదం నేపథ్యంలో.. భద్రత కారణాల దృష్ట్యా తమ ఆటగాళ్లను భారత్‌కు పంపబోమని, తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ లేఖ రాసింది. అయితే




ఈ విన్నపాన్ని ఐసీసీ సున్నితంగా తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే అధికారికంగా మాత్రం ఐసీసీ ఇంతవరకు స్పందించలేదు. ఒక వేళ బంగ్లా మ్యాచ్‌లను తరలించడం వీలు కాకపోతే.. ఆ జట్టు టీ20 వరల్డ్‌కప్ ఆడుతుందా.. లేదా.. అనే సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ తరుణంలో బంగ్లా క్రికెట్ జట్టు సభ్యుడు, ఆల్ రౌండర్ మహేదీ హసన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. అనిశ్చితి విషయం టీమ్ మేనేజ్మెంట్ చూసుకుంటుంది. అధికారులు ఆ అంశం మీద నిర్ణయం తీసుకుంటారు. కేవలం మ్యాచ్‌లు ఆడటం మాత్రమే క్రికెటర్ల పని. ఒకవేళ ఆటగాళ్లను మార్స్ మీదకు పంపితే.. అక్కడ కూడా వారు ఆడాల్సిందే. ఈ విషయంలో ఇతర ఆటగాళ్లకు సందేహాలుంటాయని నేనైతే అనుకోవడం లేదని హసన్ అన్నాడు.

అలాగే గత టీ20 ప్రపంచకప్ లో బంగ్లాదేశ్‌కు నాయకత్వం వహించిన ఆటగాడు నజ్ముల్ హొస్సేన్ శాంటో ప్రస్తుత పరిణామాలపై పెదవి విరిచాడు. 'మీరు గమనించే ఉంటారు. ప్రతి ప్రపంచ కప్‌నకు ముందు, మాకు ఏదో ఒకటి జరుగుతూనే ఉంది. కొన్ని ప్రపంచకప్‌లు ఆడిన అనుభవంతో చెబుతున్నాను. ఇలాంటి అంశాలు క్రికెటర్ల ఆటతీరుపై ప్రభావం చూపుతాయి. ఆటగాళ్లు ఈ విషయాలను పక్కన పెట్టి జట్టు కోసం ఎలా ప్రదర్శన ఇవ్వాలో తెలుసుకుంటే మంచింది. అయితే ఇది ఆటగాళ్ల చేతిలో లేని అంశం' అని శాంటో అభిప్రాయం వ్యక్తంచేశాడు.

# రాజాసాబ్ తొలిరోజు వసూళ్లు రూ.112 కోట్లు



ఈ సంక్రాంతికి మొదటి చిత్రంగా 'ది రాజాసాబ్' ప్రేక్షకులను పలకరించింది. మారుతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ప్రభాస్ మొదటిసారి భిన్నమైన లుక్‌లో కనిపించారు. తాజాగా చిత్రబృందం సక్సెస్ మీట్ ఏర్పాటు చేసింది. మారుతితో పాటు హీరోయిన్స్ మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటిరోజు కలెక్షన్లు రూ.112 కోట్లు వచ్చినట్లు నిర్మాత విశ్వప్రసాద్ తెలిపారు. రోజు కలెక్షన్లు వంద కోట్లు దాటుతాయని ముందే అనుకున్నాం. అయితే ప్రపంచవ్యాప్తంగా రూ.112 కోట్లు వచ్చాయి. చాలామంది దీన్ని కుటుంబసమేతంగా చూస్తున్నారు. ఎంతో ఆనందంగా ఉంది. కొన్ని మిశ్రమ కామెంట్స్ వచ్చినప్పటికీ సినిమా సంక్రాంతి బరిలో నిలిచి హిట్ కొట్టింది" అని నిర్మాత అన్నారు.

### ఓల్డ్ గెటప్‌తో ఎనిమిది నిమిషాల సీన్లు జోడింపు

అభిమానులను మరింత ఉత్సాహ పరిచేందుకు 'ది రాజాసాబ్' మూవీలో కొత్తగా ఎనిమిది నిమిషాల సన్నివేశాలను యాడ్ చేస్తున్నామని, దర్శకుడు మారుతీ తెలిపారు. ముఖ్యంగా ఎంతోమంది ఎదురు చూసిన ప్రభాస్ ఓల్డ్ గెటప్ ఎపిసోడ్ అందులో ఉంటుందన్నారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో షో సరైన సమయంలో పడలేదు. చాలా మంది ఇబ్బంది పడ్డారు. అందుకు నన్ను క్షమించండి. ఏది ఏమైనా ఈ అవకాశం ఇచ్చిన ప్రభాస్‌కు జీవితాంతం రుణపడి ఉంటాను. ఒక మిడ్ రేంజ్ దర్శకుడు ప్రభాస్ సినిమా తీశాడనిపించేలా ఆయన చేశారు. ప్రభాస్ ను ప్రేక్షకులు ఎలా చూడాలనుకుంటున్నారో అలానే చూపించాను. ఈ ప్రక్రియలో కాస్త కొత్తగా చూపించాలనుకున్నా. మైండ్ గేమ్ సాగే క్లైమాక్స్ ఇప్పటివరకూ రాలేదని అందరూ అంటున్నారు. చివరి 40 నిమిషాలు అందరికీ నచ్చింది. ఇండియన్ స్క్రీన్‌పై ఇలాంటి నేపథ్యంతో మూవీ రాలేదని అంటున్నారు. ప్రభాస్‌తో నేను సింపుల్‌గా కమర్షియల్ సినిమా తీయొచ్చు కానీ.. ఇలాంటి కొత్త కథలను పెద్ద హీరోలు చేయాలని ఆయన ప్రయత్నించారు. కామన్ ఆడియన్స్ చాలా మందికి ఈ సినిమా రీచ్ అయిందని మారుతి అన్నారు.

# రవితేజ, నవీన్ పొలిశెట్టి సినిమాలకూ టిక్కెట్ ధరలు పెంపు

సంక్రాంతికి విడుదలవుతున్న సినిమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతినిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభాస్ 'ది రాజాసాబ్, చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలకు టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు కల్పించడంతో పాటు, ప్రత్యేక ధరతో ప్రీమియర్లకు అనుమతి ఇచ్చింది. ఇక ఇప్పుడు రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒకరాజు' చిత్రాలకు సైతం ఈ అవకాశం కల్పించింది. ఈ మేరకు మెమో జారీ చేసింది. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రానికి సింగిల్ స్క్రీన్లో టికెట్ ధర రూ.50 (జీఎస్టీతో కలిపి).. మల్టీప్లెక్స్ లో రూ.75 (జీఎస్టీతో కలిపి) పెంచుకునే అవకాశం ఇవ్వగా, 'అనగనగా ఒక రాజు' చిత్రానికి కూడా ఇవే ధరలు వర్తించనున్నాయి. పెంచిన టికెట్ ధరలు 10 రోజులపాటు అమల్లో ఉంటాయి. రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంలో డింపుల్ హయాతీ, ఆషిక రంగనాథ్ కథానాయికలు. దర్శకుడు కిషోర్ తిరుమల దీనిని రూపొందించారు. ఈ మూవీ జనవరి 13న విడుదల కానుంది. ఇక నవీన్ పొలిశెట్టికి జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తున్న 'అనగనగా ఒకరాజు' మూవీకి మారి దర్శకుడు. జనవరి 14న ఈ మూవీ విడుదల కానుంది.




*ఇద్దరు భామలతో కలిసి శర్వానంద్ ఈ సంక్రాంతికి సందడి చేయనున్నారు. ఆయన ప్రధానపాత్రలో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన చిత్రం 'నారీ నారీ నడుమ మురారి'. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఈ నారీ ఆ నారీ నడుమనే మురారి..' అంటూ సాగే వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. అరవింద్ ఆలపించారు. ఈ సినిమాలో శర్వానంద్‌కు జోడిగా సంయుక్త, సాక్షి వైద్య కనిపించనున్నారు.*

# 'మన శంకరవరప్రసాద్ గారు' టిక్కెట్ ధరల పెంపు



'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి కథనాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్ తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా (జీఎస్టీతో కలిపి) నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్ లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది.

ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

### తక్షణ విచారణకు హైకోర్టు నో

తెలంగాణలో ఈ చిత్ర టికెట్ ధరలను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వటంపై హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలైంది. న్యాయవాది విజయ్ గోపాల్ టికెట్ ధరలను పెంచడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. నిబంధనలకు విరుద్ధంగా ధరలు పెంచుతున్నారంటూ కోర్టులో పిటిషన్ వేశారు. అయితే, హౌస్ మోషన్ విచారణకు హైకోర్టు నిరాకరించింది. కోర్టు పని దినాల్లో మాత్రమే పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది. దీంతో ఈనెల 19న మరోసారి న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్ దాఖలు చేయనున్నారు.

నాకు తెలియదు: మంత్రి కోమటిరెడ్డి

రాష్ట్రంలో గతంలోనూ, ప్రస్తుతం సినిమా టికెట్ ధరలు పెంచేందుకు తాను ఎప్పుడూ అనుమతి ఇవ్వలేదని తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన పలు అంశాలపై విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా వస్తున్న సినిమా టికెట్ ధరల పెంపు అంశంపై విలేకరులు ఆయన్ని ప్రశ్నించారు. ఇందుకు ఆయన సమాధానమిస్తూ సినీ ఇండస్ట్రీని పట్టించుకోవడం మానేశానని తెలిపారు. తెలంగాణలో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని, టికెట్ ధరలు పెంచబోమని అసెంబ్లీలో చెప్పాను. ఆ మాటకు కట్టుబడి ఇప్పటివరకూ ఒక్క సంతకం కూడా పెట్టలేదు. నేను సినిమా పరిశ్రమపై దృష్టి పెట్టదలుచుకోలేదు. సమస్యలు పరిష్కరించాలని కార్మికులు వస్తే, పేద కళాకారుల విషయంలో మాత్రమే నేను జోక్యం చేసుకున్నా. అంతే తప్ప, రేట్లు, బెనిఫిట్లకు సంబంధించి ఎలాంటి సంబంధం లేదు. టికెట్ ధరల పెంపు గురించి వస్తున్న జీవోలకు నాకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

# జన నాయగన్ విడుదల మా చేతుల్లో లేదు..



తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన చివరి చిత్రం జన నాయగన్ (తెలుగులో జన నాయకుడు)కు సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో చివరి నిమిషంలో అది వాయిదా పడిన సంగతి తెలిసిందే. విజయ్‌కు ఈ సినిమాతో గ్రాండ్‌గా వీడ్కోలు పలకాలని అనుకున్నాం కానీ, ఈ వివాదాల మధ్య అది చాలా కష్టమైందని నిర్మాత వెంకట్ కె.నారాయణ బాధ పడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో అసలేం జరిగిందో ఆయన వివరించారు.

షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ సినిమాను 2025 డిసెంబర్ 18న సెన్సార్ బోర్డుకు పంపించాం. డిసెంబర్ 22న దీనికి యూ/ఏ సర్టిఫికెట్ ఇస్తామని మాకు ఈమెయిల్ వచ్చింది. కొన్ని మార్పులు సూచించారు. ఆ మార్పులు చేసి సినిమాను మళ్లీ సెన్సార్ బోర్డుకు పంపాం. మేం విడుదలకు సిద్ధం చేసుకుంటున్న సమయంలో.. జనవరి 5న ఈ సినిమాపై ఫిర్యాదులు వచ్చాయని దీన్ని రివైజింగ్ కమిటీకి రిఫర్ చేస్తున్నట్లు సెన్సార్ మెయిల్ చేసింది. రివైజింగ్ కమిటీని సంప్రదించడానికి సమయం మించిపోవడం, అసలు ఎవరు ఫిర్యాదు చేశారో మాకు స్పష్టత లేకపోవడంతో మేం హైకోర్టును ఆశ్రయించాం" అని నిర్మాత తెలిపారు.

ఇక విజయ్ గురించి మాట్లాడుతూ... ఇది చాలా విపత్కర సమయమంటూ వెంకట్ కె. నారాయణ భావోద్వేగానికి గురయ్యారు. "జన నాయగన్' విడుదల గందరగోళ పరిస్థితిలో పడింది. తమిళనాడులో ఎన్నికలు ఉండడంతో ఈ ప్రక్రియ కష్టంగా మారింది. ఈ సినిమా కోసం సంవత్సరాల తరబడి కష్టపడిన వారికి కృతజ్ఞతలు. కొన్ని దశాబ్దాలుగా అభిమానులను అలరించిన విజయ్‌కు గొప్ప వీడ్కోలు దక్కాలని నేను కోరుకుంటున్నా. ఈ సినిమా సరైన సమయానికి వస్తుందనుకున్న అభిమానులకు, పంపిణీదారులకు నేను క్షమాపణలు చెబుతున్నాను. చట్టపరమైన సమస్యల కారణంగా పరిస్థితి మా చేయి దాటిపోయింది" అని ఆయన భావోద్వేగానికి గురయ్యారు.

హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులతో విజయ్ అభిమానులతో సహా, చిత్ర బృందం ఊపిరి పీల్చుకుంది. కానీ, ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది.




# అబ్బాయి లుక్ అదిరింది!

సూపర్‌స్టార్ కృష్ణ మనమడు, రమేష్ బాబు తనయుడు ఘట్టమనేని జయకృష్ణ హీరోగా తెరంగేట్రం చేస్తున్న సినిమా 'శ్రీనివాస మంగాపురం'. ఆరెక్స్ 100, మంగళవారం చిత్రాల ఫేమ్ అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా సీనియర్ బాలీవుడ్ బ్యూటీ రవీనా టాండన్ తనయ రషా తదాని హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది. చందమామ కథలు బ్యానర్‌పై వైజయంతీ మూవీస్ అశ్వినిదత్, ఆనంది ఆర్ట్స్ జెమినీ కిరణ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. జీవీ ప్రఅబశ్రీశ్రీకాశ్ సంగీతం అందిస్తున్నాడు.

ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా వేసవిలో ప్రేక్షకుల ఎదుటకు రానుంది. అయితే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ మూవీ మేకర్స్ రెండు రోజుల ముందుగానే  డిబెటెంట్ ఆఫ్ ది ఇయర్ అంటూ ఈ సినిమా నుంచి హీరో జయకృష్ణ ఫస్ట్ లుక్‌ను రివీల్ చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు స్వయంగా సోషల్ మీడియా ద్వారా పోస్టర్ రిలీజ్ చేసి అబ్బాయికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ పోస్టర్‌లో బైక్‌పై వెళుతూ పత్యర్థిని షూట్ చేసే లుక్‌లో జయకృష్ణ సీరియస్, ఇంటెన్స్ లుక్‌లో అదిరిపోయాడు. కొన్ని యాంగిల్స్ లో మహేష్ బాబును మరి కొన్ని యాంగిల్స్‌లో తండ్రి రమేష్ బాబును గుర్తు చేశాడు. ప్రశ్రీస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది.